సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి
నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట
మంగళవారం 09, జనవరి 2024 పేజీలు - 8

# పోలీస్ గ్రీవేన్స్‌లో పలు ఫిర్యాదులను పరిశీలించిన జిల్లా ఎస్పీ చందనా దీప్తి

- ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి
- బాధితులకు సత్వర న్యాయం జరిగే విధంగా పనిచేయాలి



**నల్గొండ జిల్లా బ్యూరో**

ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డేలో బాగంగా జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన దాదాపు 25 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి తమ సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి పూర్తి వివరాలు సమర్పించాలని ఆదేశించారు. సోమవారం వచ్చిన పిర్యాదులు భూ సమస్యలు, భార్య భర్తల మధ్య విభేదాలు, ఫైనాన్స్ సమస్యల పైన పిర్యాదులు రావడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. పోలీస్ స్టేషన్‌కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని, ఫిర్యాదుదారునికి భరోసా, నమ్మకం కలిగించాలని అన్నారు. ఎవరైనా చట్టవ్యతిరకమైన చర్యలు చేస్తూ శాంతి భద్రతలకు భంగం కలిగించే వారి పట్ల కఠినంగా వ్యవహరించాలని అన్నారు. బాధితుల యొక్క ప్రతి ఫిర్యాదును ఆన్ లైన్‌లో పొందుపరుస్తూ నిత్యం పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు.

# మున్సిపల్ చైర్మన్ పై నెగ్గిన అవిశ్వాసం

**ఉమ్మడి నల్గొండ జిల్లా బ్యూరో**

నీలగిరి మున్సిపల్ సమావేశం మున్సిపల్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించారు. గత నెలలో మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డిపై కాంగ్రెస్ కౌన్సిలర్లు జిల్లా కలెక్టర్‌కు అవిశ్వాస నోటీస్ అందజేసిన విషయం తెలిసిందే. జనవరి 8వ తేదీన అవిశ్వాస సమావేశం నిర్వహిస్తున్నట్లు 48 మంది కౌన్సిలర్లతోపాటు ఇద్దరు ఎక్స్ అఫిషియో సభ్యులకు నోటీసులు అందించారు. మున్సిపల్ కార్యాలయంలో సోమవారం ఇంఛార్జి జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ ఆధ్వర్యంలో అవిశ్వాసం పై సమావేశంలో ఓటింగ్ నిర్వహించారు. ఈ సమావేశానికి 47 మంది కౌన్సిలర్లు హాజరు కాగా ఇద్దరు ఎక్స్ అఫిషియో సభ్యులు సమావేశానికి హాజరు కాలేదు. అదేవిధంగా అవిశాస తీర్మానంపై నిర్వహించే ఈ సమావేశాన్ని మొత్తం వీడియో గ్రఫి నిర్వహించారు. మున్సిపల్ కార్యాలయం వద్ద పటిష్ట పోలీస్ బందో బస్తు ఏర్పాటు చేశారు. సమావేశం అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఇంఛార్జి కలెక్టర్ మాట్లాడారు. మొత్తం 48 మున్సిపల్ కౌన్సిలర్‌లలో హాజరైన 47 కౌన్సిల్ సభ్యులకు గాను, అవిశ్వాసానికి అనుకూలంగా 41 మంది కౌన్సిలర్లు, బీఆర్ఎస్‌కు అనుకూలంగా ఐదుగురు కౌన్సిలర్లు మద్దతు తెలిపారు. ఒక కౌన్సిలర్ గైర్హాజరు. తటస్థంగా ఉన్న పార్వర్డ్ బ్లాక్ సభ్యుడు. అవిశ్వాసం పై నిర్వహించిన సమావేశం వివరాలు రాష్ట్ర పురపాలక శాఖకు పంపించనున్నట్లు తెలిపారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ నుండి నిర్ణయించిన తేదీలో చైర్మన్ ఎన్నిక నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు.




# జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన హరిచందన దాసరి







**ఉమ్మడి నల్గొండ జిల్లా బ్యూరో**

కలెక్టర్‌కు స్వాగతం పలికిన ఎస్.పి., అదనపు కలెక్టర్‌లు, పలు శాఖల జిల్లా అధికారులు, ఉద్యోగులు. నల్గొండ జిల్లా కలెక్టర్‌గా హరిచందన దాసరి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. జిల్లా కలెక్టరేట్ చేరుకున్న నూతన జిల్లా కలెక్టర్‌కు అధికారులు సాదరంగా స్వాగతం పలికారు. నేరుగా తన చాంబర్‌కు చేరుకున్న కలెక్టర్ అధికారికంగా బాధ్యతలు చేపట్టారు. కొత్త కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా జిల్లా కలెక్టర్‌ను ఛాంబర్లో ఎస్.పి. చందన దీప్తి, ఇంచార్జి కలెక్టర్ గా ఉన్న స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) జె.శ్రీనివాస్, వివిధ శాఖల అధికారులు, అర్.డి.ఓ.లు, మున్సిపల్ కమిషనర్‌లు, కలెక్టరేట్ సిబ్బంది మర్యాదపూర్వకంగా కలెక్టర్‌కు పూల బొకేలు అందించి సాదరంగా కలిశారు.

# ఈ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం

## ప్రతి పథకం సామాన్యూలకు అందుతుంది

## అధికారులు ప్రజా సమస్యల పరిస్కారానికి పనిచేయాలి

## దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్



డిండి, మేజర్‌న్యూస్ ; కాంగ్రేస్ పార్టీ ఆద్వర్యంలో రాష్ట్రంలో ఎర్పడ్డ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం అని, ప్రజా సమస్యల పరిస్కారం కోసం అదిక ప్రదాన్యతను ఇస్తుందని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు. ఆయన సోమవారం మండల పరిషత్ కార్యలయంలో నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశంలో ముఖ్య అథిదిగా పాల్గోన్నారు. ఈ సందర్బంగా ఆయన సభను, సభ్యులను ఉద్దేశించి మాట్లాడుతు, కాంగ్రేస్ ప్రభ్యుత్వం, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రశేపెట్టిన ఆరు సంక్షేమ పథకాలు రాష్ట్రంలో ప్రతి సామాన్యూడికి అందుతుందని అన్నారు. అర్హులైన ప్రతి పౌరుడికి ఈ పథకం అందేలా అధికారులు తగిన చర్యలు తీసుకొవాలని సూచించారు. సంక్షేమ పథకాల ధరకాస్తుల విషయంతో ఎ లాంటి అవకతవకలు జర్గరాదని ఇతరులు ఎవరు కలుగ జేసుకొరాదని అన్నారు. అదికారులు ప్రజా ప్రతినిదులకు తగిన గౌరవ మర్యాదలు ఇవ్వాలని గతంలో ఎమి జర్గిందో వదిలివేయాలని , ప్రతి పౌరుడుకి అదికారులు స్పందించాల్సి వుంటుందని సభలో అదికారులను, పోలీస్ శాఖలను ఆదేశించారు. పోలీసులు ముఖ్యంగా మండల పరదిలో మాదక ద్రావ్యాలను, మత్తు పదార్దాలను అరికట్టాలని, వాటికి పాటుబడ్డ ప్రతి ఒక్కరిపై కఠిన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఇసుక విషయంలో అదికారులు జాగ్రత్తలు తీసుకొవాలని, స్తానిక అవసరాలకోసం వాడుకొవాలని, మండలం దాటి సర్పరా చేయాలని చూచే వారిపై కఠిన చర్యలుండాలని, ప్రభుత్వం చేపట్టిన పనులకు రెవిన్యూ వారు అనుమతులు ఇవ్వాలని పోలీస్ వారు పర్యవేక్షించాలని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రె వంత్ రెడ్డి వెంగంగా నిర్ణయాలు తీసుకుంటున్నారని అదే వెగంతో ప్రజా ప్రతినిదులు అదికారులు పనిచేయవల్సి వుంటుందని అన్నారు. ఒక వ్యక్తి వద్ద అదికారుల అధికారాలు కేంద్రికరించడం సరికాదని ఇక అవి మారాలని మీ అదికారలను ప్రజా అవసరాలు తీర్చాడానికి పనిచేయాలని అన్నారు. తీరు మార్చోకోకపోతే చర్యలు తప్పవన్నారు. అంతకు ముందు ఎమ్‌పిపి మాదవరం సునిత జనార్దన్ రావు మాట్లాడుతు అదికారులు సభకు ఒక రోజు ముందు తమతమ శాఖల సమాచారం అందించాలని , కాని అసలే



అందించలేని అదికారులున్నారని ఇక ముందు ఆలా చేయరాదని చూచించారు. అంతకు ముందు మొదటి సారి మండల సర్వసభ్య సమావేశానకి వచ్చిన ఎమ్మెల్యేను సభలో ఘనంనగా సన్మాణించారు. తదుపరి ఆయా గ్రామాల సర్పంచ్‌లకు ఈ సభ చివరిది అయినందున వారికి సభలో శాలువాలతో సన్మానించారు. సభ ప్రారంబం లో ప్రజా ప్రతినిదులు అదికారులు ఇచ్చిన నివేదికలో పాల్గోంటు విద్యుత్, ఇరిగేషన్, మిసన్ భగీరథ, రెవిన్యూ అదికారులను పరిస్కారం కాని సమస్యలపై నిలదీసారు. ప్రతాప్ నగర్ గ్రామ సర్పంచ్ జర్పుల లోక్ష్మి ప్రతాప్ నగర్ గ్రామానికి బడి మంజూరి కాలేదని, మండల పరదిలోని అన్ని గ్రామాలకు నూతన గ్రామపంచాయితి భనణాలు మంజూరై ప్రతాప్ నగర్‌కు ఎందకు కాలేదో మా గ్రామం మండల పరదిలో లేదా...?

మిగతా 2లో

## ఎంపీపీ పదవికి రాజీనామా



కోదాడ, మేజర్‌న్యూస్ : కోదాడ ఎంపీపీ పదవికి చింతా కవితారెడ్డి రాజీనామా చేశారు. జిల్లా పరిషత్ సీఈఓకు రాజీనామా లేఖ సమర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ తనకు అవకాశం కల్పించిన బీఆర్ఎస్ పార్టీకి, మాజీ ఎమ్మెల్యే మల్లయ్యకు రుణపడి ఉంటానని తెలిపారు. తనపై రాజకీయ దురుద్దేశ్యంతోనే ఆరోపణలు చేస్తున్నారని వివరించారు. ఆమె వెంట పలువురు నాయకులు ఉన్నారు.

## కోదాడ ఎంపీపీగా మల్లెల రాణి బ్రహ్మయ్య



కోదాడ, మేజర్‌న్యూస్ : కోదాడ ఎంపీపీ పదవికి కవితారెడ్డి రాజీనామా చేసిన విషయం తెలిసిందే. వైస్ ఎంపీపీగా ఉన్న మల్లెల రాణి బ్రహ్మయ్య ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు ఎంపీపీగా భాధ్యతలు చేపట్టారు. ఆమెకు అభినందనలు తెలిపారు.

## చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే



కోదాడ, మేజర్‌న్యూస్ : నియోజకవర్గంలోని పలువురు లబ్దిదారులకు మంజూరైన కళ్యాణ లక్ష్మి, షాదీముబారఖ్ చెక్కులను ఎమ్మెల్యే పద్మావతి అందజేశారు. లబ్దిదారులు, నాయకులు పాల్గొన్నారు.

## ఈ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం

(మొదటిపేజీ తరువాయి)

అంటు అదికారులను నిలదీసింది. ఎమ్మెల్యే కలుగజేసుకుని పది రోజుల్లో ప్రాంరంబం కావాలని ఆదేశించారు. సర్పంచ్‌ల పోరం అధ్యక్షులు దామోదర రావు ను తహసీల్దార్ తిరుపతయ్య నా కార్యాలయంలో కాలు పెట్టనివ్వనని అనడం నా తప్పువుంటే పోలీస్ కాంప్లేట ఇవ్వమని కాని, ఆలా అనడం సరైనదా..? సభలో అడిగారు. మిషన్ భగీరథ నీళ్లు రావడం లేదని స్తానిక సర్పంచ్ మేకల సాయమ్మ కాశన్న అడిగారు. ఇరిగేషన్ అధికారులు అవసరం లేకున్న ప్రాజేక్టు నుండి నీటిని విడుదల చేయడం ఎమిటని, పాత శట్టర్లను రిపైరుచేసి బిగించి కొత్తవాటిగా క్రొడికరించారని సభలో సభ్యులు నిలదిశారు. వాటి బిల్లును, ఆపివేసి విచారణ జరింపిస్తామని ఎమ్మెల్యే సభ్యులకు హామినిచ్చారు. ఎది ఎమైన సభ ఓ కొత్త ఒరవడితో, పూర్తి స్తాయి ప్రజా ప్రతినిదులు, అదికారులు హాజరుకావడం విశేషం. ఈ కార్యక్రమంలో ఎమ్‌పిపి మాదవరం సునిత జనారద్న్ రావు, తహసీల్దార్ తిరుపతయ్య, ఇన్‌చార్జి ఎమ్‌పిడిఒ దానియాల్, పిఆర్ ఎఇ విజయ్ కుమార్, విద్యుత్ ఎఇ విజయ్ కుమార్, ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ శైలి, అంగన్‌వాడి సూపర్ వైజర్ కల్లు రెణుకా రెడ్డి, ఎమ్‌పిటిసీలు ఆయా గ్రామాల సర్పంచ్‌లు పాల్గోన్నారు.

## విశ్రాంత ఉద్యోగుల సంఘం క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ



నడిగూడేం, మేజర్‌న్యూస్ : మండల కేంద్రంలో మండల విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో విశ్రాంత ఉద్యోగుల సంఘం రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన 2024 నూతన సంవత్సర క్యాలెండర్, డైరీలను స్థానిక ఎస్‌బిఐ మేనేజర్ సుబమణ్యం ఆవిష్కరించారు. ఈ సంధర్బంగా ఆయన మాట్లాడుతూ విశ్రాంత ఉద్యోగుల కు బ్యాంకు నుండి మెరుగైన సేవలు అందిస్తానన్నారు. విశ్రాంత ఉద్యోగుల సేవా కార్యక్రమాలను అభినందించారు. విశ్రాంత ఉద్యోగులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల శాఖ గౌరవ అధ్యక్షులు బండారు నాగేశ్వరావు, మండల అధ్యక్షులు యం.డి ఖలీల్ అహ్మద్, కార్యదర్శి డి అంజయ్య, కోశాధికారి యం.డి ఇబ్రహీం, అసోసియేట్ అధ్యక్షులు ఎ అప్పా రెడ్డి, ఉపాధ్యక్షులు టి.వెంకటేశ్వరావు, సీనియర్ సభ్యులు, బ్యాంకు ఉద్యోగులు వెంకట్ రెడ్డి, హరీష్, అనురాగ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన దరఖాస్తుల డాటా ఎంట్రీ 17 లోపు పూర్తి చేయాలి



మునగాల, మేజర్‌న్యూస్ : ప్రజా పాలన దరఖాస్తుల డాటా ఎంట్రీ ఈ నెల 17 లోపు పూర్తి చేయాలని ఆర్డిఓ సూర్యనారాయణ అధికారులను ఆదేశించారు. మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో దరఖాస్తుల డాటా ఎంట్రీలను పరిశీలించారు. దరఖాస్తుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమం లో ఆయన వెంట తహసిల్దార్ ఆంజనేయులు ఉన్నారు.

## గుండాలలోని శిరిడి సాయిబాబా 17వ వార్షికోత్సం

గుండాల మేజర్‌న్యూస్ః మండల కేంద్రంలోని శిరిడి సాయిబాబా 17వ వార్షికోత్సవంను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా ఆలయంలో కాగడ హరతి, క్షీరాభిషేకంను భక్తులు భజనలతో, కోలాటంలతో గ్రామ వీదులలో తిరుగుతు ప్రజలను ఆలరించారు. ఈ సందర్బంగా ఆయోద్యలోని శ్రీరాముల వారి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమమును పురష్కరించుకుని శ్రీరాముల వారి ఆక్షింతలు ఇంటింకి పంచుతు, జైశ్రీరామ్ అనే నినాధాలతో గ్రామము మారుమ్రోగినది. అదేవిదంగా శ్రీరాముల వారి ఫోటోలను ఇంటింటికి పంపిణి చేడం జరిగినది. ఈ కార్యక్రమములో పూజారులు శ్రీనివాస్ శర్మ, కమీటి సభ్యులు జువాజి కృష్ణయ్య, శ్రీనివాస్, నాన్‌రే సిద్దారెడ్డి, నరసింహరెడ్డి, బజ్జురి నాగరాజు, ఉపేంద్ర చారి, వాది వెంకటేశ్వర్లు, మంగళిపెల్లి వెంకట నారాయణ, అమరవాది వెంకటేశ్వర్లు, కుంచాల సుశీల, నరసమ్మ తదితరులు పాల్గోన్నారు.



## చెత్త, చెదారం, మురికి కాలువలను శుభ్రం చేయించిన కౌన్సిలర్



భువనగిరి టౌన్, మేజర్‌న్యూస్ ః వార్డులోని అన్ని రోడ్లు, మురికి కాలువలు, చెత్త, చెదారం లేకుండ శుబ్రం చేయించడంలో భువనగిరి మున్సిపాలిటి పరిదిలోని 8వ వార్డు అని చెప్ప వచ్చు. అందుకు కారణం నిత్యం తన వార్డును కలయ తిరుగుతు, మున్సిపాల్ సిబ్బందితో మురికి కాలువలను మరియు చెత్త చెదారంను శుభ్రం చేయిస్తున్నారు వార్డు కౌన్సిలర్ పంగరెక్క స్వామి. ఈ సందర్బంగా కౌన్సిలర్ మాటలాడుతు వార్డు శుభ్రంగా ఉంటేనే ప్రజలు ఆరోగ్యంగా జీవిస్తారని తెల్పారు. ప్రజలకు ఎది అవసరమో అది తెలుసుకుని, వారి అవసరాలను తిర్చడమే తన ద్యేయం అని అన్నారు. అందుకు వార్డు ప్రజలు కూడ వార్డు శుభ్రతలో సహకరించాలని కోరారు.

## నిధుల దుర్వినియోగం పై విచారణ జరిపించాలి

### ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేసిన ఆయకట్టు రైతులు



శాలిగౌరారం, మేజర్‌న్యూస్ః శాలిగౌరారం ప్రాజెక్ట్ అభివృద్దికి రూ.6కోట్ల నిధులు మంజూరయ్యాయని మాజీ మార్కెట్ కమీటి చైర్మన్ చాడ సురేష్ రెడ్డి ఆరోపించారు. అభివృద్ది చేయకుండా నిధులను దుర్వినియోగం చేశారని, సమగ్రమైన విచారణ జరిపించాలని సోమవారం తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్‌కు ఆయకట్ట రైతులుతో కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2020-21 సంవత్సరంలో శాలిగౌరారం ప్రాజెక్టుకు రామన్నపేట మండలంలోని పల్లివాడ గ్రామం నుండి శాలిగౌరారం ప్రాజెక్టు వరకు రాచకాల్వ మరమ్మత్తులు, పాత షట్టర్లు తీసీ కొత్త సెంటర్లు వేయులకు ప్రాజెక్టు కట్టా మరమ్మత్తులు, పనులకు కేటాయించిన రూ.6 కోట్ల నిధులను ఎలాంటి రిపేర్లు చేయకుండా అట్టి నిధులను కాంటాక్టర్లు, ఇరిగేషన్ అధికారులు కలిసి కాజేశారని ఆరోపించారు. ఇట్టి విషయంపైన సమగ్రమైన విచారణ జరిపించి ప్రాజెక్ట్ అభివృద్దికి తోడ్పాడు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో గోదాల నరేంధర్ రెడ్డి, పడాల సైదులు, పడాల వెంకన్న, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉదయ కాల గౌలుసు విజ్ఞాపన ప్రార్దనలు

భువనగిరి మేజర్‌న్యూస్ఃనూతన సంవత్సరంలో యేసుక్రీస్తు ప్రభువు మానవాళి లోకంను తన నీడలో పరవళించుకుని, దీవించాలని కోరుతు పాస్టర్ బి.ఏలియా గృహంలో సమిష్టీ ప్రార్దనలు నిర్వహించారు. గత సంవత్సం యేసు క్రీస్తు దీవించినట్టుగానే, ఈ సంవత్సరం కూడ ప్రపంచంలోని అందరిని దీవించాలని ప్రార్దన చేసారు. ఈ ప్రార్దన కార్యక్రమములో పలువురు పాల్గోని ప్రార్గనలు చేసారు.



## మంత్రిని పరామార్శించిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య



భువనగిరి టౌన్, మేజర్‌న్యూస్ ః నల్లగొండ ఎమ్మెల్యే తెలంగాణ రాష్ట్ర రోడ్డు భవనాల, సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకట రెడ్డిని ఆలేరు ఎమ్మెల్యే,ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య సోమవారం వారి నివాసంలో కలసి పరామార్శించినారు.ఈ సందర్భంగా వారి ఆరోగ్య పరిస్దీని అడిగి తెలుసుకున్నారు.వీరి వెంట యాదగిరిగుట్ట ఎంపిపి చీర శ్రీశైలం ఉన్నారు.

### ప్రొసీడింగ్స్ వచ్చిన దళిత బంధు లబ్ధిదారులకు

## వెంటనే గ్రౌండింగ్ ప్రక్రియ పూర్తి చేయాలి

### - భూపాల్ రెడ్డి మాజీ శాసనసభ్యులు




నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : గత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన దళిత బంధు రెండవ ఫేజ్ నల్లగొండ నియోజకవర్గంలోని 1056 మంది దళిత లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్ ఇచ్చిన వారందరికీ గ్రౌండ్ ప్రక్రియ పూర్తి చేయాలని నల్లగొండ మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాలరెడ్డి దళిత బంధు సాధన కమిటీ కన్వీనర్ పాలడుగు నాగార్జున ప్రభుత్వాన్ని కోరారు. నల్లగొండ నియోజకవర్గ దళిత బంధు సాధన కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ఒకరోజు దీక్షలు చేయడం జరిగింది. ఈ దీక్షలకు మద్దతుగా కంచర్ల భూపాల్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల కనుగుణంగా గ్రామసభలు వార్డు సభల ద్వారా లబ్ధిదారులను ఎంపిక చేసి డిసెంబర్ 7న లక్ష్మీ గార్డెన్ లో జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో సభ నిర్వహించి ప్రతి ఒక్కరికి ప్రొసీడింగు అందజేయడం జరిగిందని అన్నారు. లబ్ధిదారులకు రాష్ట్ర ప్రభుత్వం మూడు లక్షల చొప్పున నిధులను కూడా విడుదల చేయడం జరిగిందని అన్నారు. ఎన్నికల కోడ్ వలన నిలిచిపోయిన ప్రక్రియ వెంటనే ప్రభుత్వం నిధులను విడుదల చేసి గ్రౌండ్ పూర్తి చేసి నిరుపేద దళితులను ఆదుకోవాలని కోరారు. ప్రభుత్వం గత స్కీములను రద్దు చేయాలనుకోవడం సరైన పద్ధతి కాదని అర్హులైన పేదలకు ప్రభుత్వ పథకాలు అందించాల్సిన కనీస బాధ్యత ప్రభుత్వాలకి ఉంటుందని అన్నారు. ప్రభుత్వం కుంటి సాకులతో పేదల పథకాలు రద్దు చేయడం మానుకోవాలని అన్నారు. దళిత బంధు గ్రౌండింగ్ పూర్తి అయ్యేవరకు తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని ఎలాంటి పోరాటాల కైనా సిద్ధంగా ఉండాలని తాను ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి ప్రజా సమస్యలపై నిలదీస్తానని అన్నారు. నల్లగొండ నియోజకవర్గంలో దళిత బంధు అమలు చేయనట్లయితే తీవ్రమైన పరిణామాలు ఉంటాయని మంత్రులు, ముఖ్యమంత్రి వద్దకు వెళ్లాల్సి వస్తుందని అన్నారు. దీక్షలకు మద్దతుగా గొర్రెల, మేకలు, చాపలు మాజీ చైర్మన్ డోదిమెట్ల బాలరాజు యాదవ్ మద్దతు పలికి మాట్లాడడం జరిగింది. ఈ దీక్షల కార్యక్రమంలో దళిత బంధు సాధన కమిటీ నాయకులు బకరం శ్రీనివాస్, అద్దంకి రవీందర్, నాయకులు భువనగిరి దేవేందర్, బకరం వెంకన్న, అభిమన్యు శ్రీనివాస్, కందుల లక్ష్మయ్య, బడుపుల శంకర్, చింతా సైదులు, కందుల రమేష్, శ్రీకర్, విమలమ్మ, యాదమ్మ, సర్పంచులు దళిత బంధు లబ్ధిదారులు పాల్గొన్నారు.

## పోలీస్ కమీషనర్‌ను కలసిన ఎమ్మెల్యే కుంభం



భువనగిరి టౌన్, మేజర్‌న్యూస్ : సోమవారం భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్‌రెడ్డి రాచకొండ పోలీస్ కమీషనర్ జి.సుదీర్ బాబును వారి చాంబర్‌లో మర్యాద పూర్వకంగా కలసినారు.పూలేభోకేతో సన్మానించారు.

## సావిత్రిబాయి పూలే జీవితం ఆదర్శప్రాయం

### జి.నాగమణి టీఎస్‌యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి



నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : సావిత్రిబాయి పూలే 193వ జయంతిని పురస్కరించుకుని ఎస్టిఎఫ్ఐ టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు నిర్వహిస్తున్న వారోత్సవాల్లో భాగంగా రామానంద తీర్థ ఇంజనీరింగ్ కాలేజీ నల్లగొండ ఆవరణలో గల టిఎస్‌డబ్ల్యూఆర్‌ఎస్/జెసి బాలికల పాఠశాల, నిడమనూరు, మహిళ ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించుకోవడం జరిగింది. కళాశాల ప్రిన్సిపల్ యం.అరుణ అధ్యక్షతన జరిగిన సభకు ముఖ్య అతిథులుగా టీఎస్‌యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి జి.నాగమణి, టీఎస్‌యుటిఎఫ్ నల్లగొండ జిల్లా అధ్యక్షులు ఎడ్ల సైదులు, జిల్లా కార్యదర్శి నలపరాజు వెంకన్నలు హాజరైనారు. ముఖ్య వక్త జి.నాగమణి మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే జీవితంలో ఎన్నో ఒదుదుకులను, అవమానాలను ఎదుర్కొని తన భర్త జ్యోతి బాయి పూలే సహకారంతో విద్యను నేర్చుకొని భారత దేశంలోనే మొదటి మహిళా ఉపాధ్యాయురాలుగా అణగారిన వర్గాలకు, మహిళలకు విద్యను అందించిందని, ఎంతోమంది తనకు అడ్డంకులు కల్పించిన మొక్కవోని దీక్షతో మహిళలకు విద్యాబోధన చేసింది అందుకే ఆమె జీవితం ఈనాటి మహిళలందరికీ ఆదర్శ ప్రాయమని తెలిపారు. జిల్లా అధ్యక్షులు ఎడ్ల సైదులు మాట్లాడుతూ సావిత్రి బాయి పూలే సంఘంలో ఉన్న అసమానతలను రూపుమాపడానికి తన భర్తకు ఎంతో సహాయకారిగా ఉందని ఆమె జీవిత చరిత్రను ఈనాటి మహిళలందరూ తెలుసుకొని తన అడుగుజాడల్లో నడవాలని కోరారు. జిల్లా కార్యదర్శి నలపరాజు వెంకన్న మాట్లాడుతూ విద్యార్థులు ఎన్ని ఒడుదొడుగులు వచ్చినా ఎదుర్కొంటూ తమ విద్యను కొనసాగించి సమాజ మార్పుకు కారకులు కావాలని తెలిపారు. సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా మా ఉపాధ్యాయినిలను సన్మానించడం మాకు మరుపురాని రోజు అని ప్రిన్సిపాల్ యం.అరుణ తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఎస్ యుటిఎఫ్ నిడమనూరు మండల అధ్యక్షులు కొమరాజు సైదులు, ప్రధాన కార్యదర్శి లింగంపల్లి అంజయ్య, గురుకుల పాఠశాలల ఉపాధ్యాయునిలు దివ్య, జ్యోతి, లావణ్య, మమత, రజిత, స్వప్న, శివాని తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన దరఖాస్తులు పరిశీలన చేసి అర్హులకు అందజేయాలి

### టిడిపి జిల్లా నాయకులు ధోటి సంతోష్

### దరఖాస్తు ఫారాలని పొడిగించాలి

చింతపల్లి, మేజర్‌న్యూస్ : ప్రజా పాలన దరఖాస్తులను పరిశీలించి గోడకొండ్ల గ్రామంలోని అర్హులకు అందజేయాలని టిడిపి జిల్లా నాయకులు దోటి సంతోష్ అన్నారు. అదేవిధంగా గ్రామంలో కొంత మంది ప్రజా పాలన దరఖాస్తులు చేసుకోలేదని దీనిని పొడిగించాలని ఆయన అధికారులకు కోరారు. తెలంగాణ తెలుగుదేశం పార్టీ గ్రామ నాయకులు, రాష్ట్ర నాయకులు, మండల అధ్యక్షుడు ఉప్పల్ రమేష్ గుప్తా, గోడ కండ్ల తెలంగాణ తెలుగుదేశం పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు రెడ్డగోని పెద్దయ్య ఉన్నారు.



### మేడే రాజీవ్ సాగర్ జన్మదిన సందర్భంగా

## ఉచిత మెగా వైద్య శిబిరం




తుంగతుర్తి, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని వెలుగుపల్లి గ్రామంలో తెలంగాణ ఫుడ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ మేడే రాజీవ్ సాగర్ జన్మదినం సందర్భంగా క్రాంతి యూత్, నేతాజీ యూత్, అంబేద్కర్ యువ సైన్యం యువజన సంఘాల సహకారంతో హ్యాండ్ ఆఫ్ హోప్ ఆధ్వర్యంలో సోమవారం ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వైద్య శిబిరం నిర్వాహకులు జవహర్ కెనడి మాట్లాడుతూ గ్రామంలో మేడే రాజీవ్ సాగర్ జన్మదిన సందర్భంగా మెగా ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఈ వైద్య శిబిరంలో గ్రామస్తులకు అందరికీ ఈసీజీ, ఎక్స్ రే, బీపీ, షుగర్, గుండె సంబంధిత వ్యాధుల కు చికిత్సలు చేసి అవసరమైన మందులు, పండ్లు పంపిణీ చేసినట్లు తెలిపారు. పుట్టిన గ్రామ ప్రజల కోసం సేవ చేయాలనే దృక్పథం కలవడం ఎంతో సంతోషదాయకమన్నారు. నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లుతూ మరెన్నో సేవా కార్యక్రమాలు చేయాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గఫార్ ఖాన్, శ్రీనివాస్, యూత్ సభ్యులు గిడుగు మహేందర్, మహేష్, వివిధ రకాల వ్యాధుల సంబంధిత డాక్టర్లు సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

### నేడు చౌటుప్పల్లో జరిగే

## సిపిఎం జిల్లాస్థాయి శిక్షణ తరగతులను జయప్రదం చేయండి

### సిపిఎం చౌటుప్పల్ మున్సిపాలిటీ సహాయ కార్యదర్శి దండ అరుణ్ కుమార్



చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : చౌటుప్పల్‌లో నేడు జరిగే సిపిఎం జిల్లా శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని సిపిఎం చౌటుప్పల్ మున్సిపాలిటీ సహాయ కార్యదర్శి దండ అరుణ్ కుమార్ అన్నారు. సోమవారం జనవరి 9, 10 తేదీలలో చౌటుప్పల్‌లో జరిగే సిపిఎం యాదాద్రి భువనగిరి జిల్లా శిక్షణ తరగతుల సందర్భంగా చౌటుప్పల్ పట్టణమంతా ఎర్ర తోరణాలతో అలంకరించారు. ఈ సందర్భంగా దండ అరుణ్ కుమార్ మాట్లాడుతూ జనవరి 9,10 సిపిఎం జిల్లాస్థాయి శిక్షణ తరగతులు చౌటుప్పల్ మున్సిపాలిటీ కేంద్రంలోని జయశ్రీ ఫంక్షన్ హాల్ లో నిర్వహించడం జరుగుతుందని ఈ శిక్షణ తరగతులకు 250 ప్రతినిధులు హాజరవుతున్నారని అన్నారు. రాజకీయాలలో పెడదోరనులు అవకాశవాదం, కార్పొరేట్ మాయాజాలం కమ్మేస్తున్న ఈ తరుణంలో అభ్యుదయ ఆలోచనలు ప్రజా చైతన్యం బలపడాలని నిరంతర కార్యచరణ ద్వారా సిపిఎం జిల్లాస్థాయి క్యాడర్ క్లాసులు నిర్వహిస్తున్నామని తెలియజేశారు. పదేండ్ల బీజేపీ పాలనలో సగటు జీవి బ్రతుకు ఆగమైందని కార్మికుల హక్కులు హరించబడుతున్నాయని ప్రభుత్వ రంగం ప్రశ్నార్థకంగా మారిందని, ధరల పెరుగుదల అదుపుతప్పిందని, కులమత రాజకీయాలు కుమ్ములాటలు జరుగుతున్నాయని అన్నారు. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రజా అనుకూల నిర్ణయాలతో ముందుకెళ్తే ప్రజలు స్వాగతిస్తారని, ప్రజల స్వయం సాధకులుగా ఎదిగే పథకాలు రావాలని విద్యా, వైద్య రంగాలు గ్రామీణ ప్రజలకు చేరువ కావాలని అన్నారు. ఈ జిల్లా స్థాయి శిక్షణ తరగతులలో జిల్లా వ్యాప్త సమస్యలు చర్చించి ప్రణాళిక రూపొందించడం జరుగుతుందని తెలియజేశారు.

సూర్య



# ఇంటింటికి రాములోరి అక్షింతలు పంపిణి



మునుగోడు, మేజర్‌న్యూస్ : మునుగోడు మండల కేంద్రంలో సోమవారం అయోధ్య రామయ్య అక్షింతలు శోభయాత్ర వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శివాలయములో ప్రత్యేక పూజలు నిర్వహించి శోభయాత్రతో ఇంటింటికీ తిరిగి అక్షింతలు అందజేశారు. ఈ కార్యక్రమములో సర్పంచ్ మిరియాల వెంకటేశ్వర్లు, ఎంపీటీసీ బొడ్డు శ్రావణి నాగరాజు గౌడ్, ఆలయ చైర్మన్ పాల్వాయి చెన్నారెడ్డి, అర్ ఎస్ ఎస్ సాహ సంగాచాలక్ ఇటుకల కృష్ణయ్య, దర్శనం వేణు కుమార్, పెరుమాల్ల ప్రమోద్ కుమార్, బొడ్డు యాదయ్య, బొమ్మిడి కళ్యాణ్, నిరుడు రవివర్మ, పగిల్ల సాయి చంద్, ప్రభాకర్, ఆలయ ప్రధాన అర్చకులు కొండోజు నవీన్ కుమార్ అర్చక బృందం, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

**చింతపల్లి :** సమాజంలోని ప్రతి ఒక్కరు హిందూ ధర్మ పరిరక్షణ కృషి చేయాల్సిన




అవసరం ఉందని భాజపా సీనియర్ నాయకులు ముడిగ వెంకటయ్య యాదవ్ అన్నారు. నల్గొండ జిల్లా చింతపల్లి మండలం గొడకొండ్ల శ్రీ వేణుగోపాల స్వామి దేవాలయంలో అయోధ్య రామమందిరం నుంచి వచ్చిన అక్షింతలను గ్రామంలోనీ గ్రామస్థులకు ఆదివారం పంపిణీ చేశారు. వెంకటయ్య యాదవ్ సతీమణి పార్వతమ్మతో ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ ప్రధాని నరేంద్ర మోడీ హిందూ ధర్మ పరిరక్షణకు కృషి చేసి అయోధ్యలో రామ మందిర నిర్మాణ పనులు పూర్తి చేయుటకు ఆయన ఘనత అమోఘమన్నారు. సమాజంలోని ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండవలసిన అవశ్యకత ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన ఆలయ కమిటీ చైర్మన్ కాషగోని యాదయ్య, ఆలయ ప్రధాన అర్చకులు వైద్యుల ప్రవీణ్ కుమార్ శర్మ, కడారి శివ యాదవ్ గానగొని సాయిరాం యాదవ్ వల్లపు. శ్రవణ్ గౌడ్, నవీన్ గౌడ్ ఆర్కపల్లి శివప్రసాద్ వార్డు సభ్యులు చింతల మదర్, పాలకూర్ల శంకర్ గౌడ్, శివ గౌడ్, గజ్జి యాదయ్య గౌడ్, బోదాసు మని పాల్గొన్నారు.



**చౌటుప్పల్ :** చౌటుప్పల్ పురపాలక పరిధిలోని శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానంకు అయెధ్య నుండి శ్రీ సీతారాముల వారి అక్షంతలు రావడంతో సోమవారం సిపిఎం చౌటుప్పల్ మున్సిపాలిటీ సహాయ కార్యదర్శి దండ అరుణ్ కుమార్ స్వామివారి అక్షంతలను భజనపరులతో 9వ వార్డుకు తీసుకరవడం జరిగింది. అనంతరం అక్షంతలను 9వ వార్డులో ప్రజలకు గడపగడపకు తిరుగుతూ అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అయోధ్యలో పూజించిన అక్షంతలు చౌటుప్పల్ మున్సిపాలిటీ లోని ప్రతి గడపకు అందుతుండడంతో ప్రజలు తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారన్నారు. ప్రజలంతా శ్రీ సీతారామచంద్రస్వామి ఆశీస్సులతో సుఖ సంతోషాలతో ఉండాలని అన్నారు.

అయోధ్య రామయ్య అక్షింతలు చౌటుప్పల్ పట్టణానికి చేరుకున్నాయి. ఈ సందర్భంగా నాయకులు, భక్తులు మేళా తాళాలతో ఘన స్వాగతం పలికారు. అయోధ్య రామాలయంలో శ్రీ రామచంద్ర మూర్తి ప్రాణ ప్రతిష్ట సందర్భంగా అయోధ్య నుండి శ్రీరామచంద్రమూర్తి ప్రసాదంగా అక్షింతలు చౌటుప్పల్ పట్టణంలోని రామాలయానికి సోమవారం చేరుకున్నాయి. అక్షింతలు ఉన్న కలశాలను మేళతాళాలతో భక్తులు ఘన స్వాగతం పలుకుతూ ఊరేగింపుగా స్థానిక రామాలయంలోనికి తీసుకువెళ్లి అక్షింతలు ఉన్న కలశంలకు భక్తిశ్రద్ధలతో,



నియమనిష్ఠలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పట్టణంలోని అన్ని వార్డులకు గడపగడపకు రామయ్య అక్షింతలను అందజేశారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ నాయకులు, ఆర్ఎస్ఎస్ నాయకులు, కౌన్సిలర్లు, భక్తులు, పట్టణ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



**శాలిగౌరారం :** అయోద్య నుంచి వచ్చిన రాము లోరి అక్షింతలు మండలలోని పలు గ్రామాలలో సోమవారం ఇంటి ఇంటికి తిరిగి అక్షింతలు, కరపత్రం అంద శేశారు. ఈ కార్యక్రమంలో బీజేపి మండల అధ్యక్షుడు జమ్ము రమేష్, రామ భక్తులు తదితరులు పాల్గోన్నారు.

# జగదీష్ పటేల్‌కు జన్మదినం శుభాకాంక్షలు

## గజమాలతో సన్మానం





కొండమల్లేపల్లి, మేజర్‌న్యూస్ : దేవరకొండ నియోజకవర్గం కాపు సంఘం అధ్యక్షులు, కాంగ్రెస్ నాయకులు కోట్ల జగదీష్ పటేల్ జన్మదిన వేడుకలను సోమవారం సాయంత్రం మండల కేంద్రంలో కొందరు ప్రజాప్రతినిధులు, యూత్ సంఘం నాయకులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక చౌరస్తాలో కేక్ కట్ చేసి క్రేన్‌తో గజమాల వేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కోల్ ముంతల పాడు సర్పంచ్ రమావత్ రవి నాయక్, చిన్నాఅడిచర్లపల్లి సర్పంచ్ గడ్డం శ్రీరాములు, కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు ఎమ్ ఏ.కైసర్ ఖాన్, సతీష్, గిరి, అశోక్, యూత్ తదితరులు ఉన్నారు.

# విద్యార్థులలోనీ సామర్ధ్యాలను ఎఫ్ఎల్ఎన్ కార్యక్రమం

## రామచందర్‌నాయక్

చిట్యాల, మేజర్‌న్యూస్ : చిట్యాల మండల పరిధిలోని అన్ని ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాల ప్రదనోపాధ్యాయులకు ఉపాధ్యాయులకు స్కూల్ కాంప్లెక్స్



సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా జిల్లా ఏఎంఓ రామచంద్రనాయక్ పాల్గొని ఎఫ్ఎల్ఎన్ గురించి మాట్లాడుతూ విద్యార్థులలో సామర్థ్యాలను నైపుణ్యాలను పెంపొందించడం కోసం అలాగే కాంప్లెక్స్ సమావేశాల వలన అందరూ ఉపాధ్యాయులు తమ యొక్క బోధన అనుభవాలను పెంపొందించు కోవచ్చు అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి కె నర్సింహా, మండల నోడల్ అధికారి కె.అంజి రెడ్డి, స్కూల్ కాంప్లెక్స్ ప్రదనోపాధ్యాయులు కె.కరుణాకర్ రెడ్డి, సిఆర్‌పిలు జయకాంత్, ప్రవల్లిక, జాన్ పాల్గొన్నారు.

# ప్రతి మహిళ ఐద్వా సభ్యత్వం తీసుకోవాలి

## జిట్టా సరోజ



చిట్యాల, మేజర్‌న్యూస్ : అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) ఒక రోజు సభ్యత్వం సోమవారం చిట్యాల పట్టణంలో ఆ సంఘం రాష్ట్ర కమిటీ సభ్యురాలు జిట్ట సరోజ ప్రారంభించారు. చిట్యాల పట్టణంలోని పదో వార్డులో మహిళా సంఘం సభ్యత్వ క్యాంపెయిన్ నిర్వహించిన ఆమె మాట్లాడుతూ మహిళల సమస్యల పరిష్కారం కోసం దేశవ్యాప్తంగా ఆందోళన చేస్తున్న అతిపెద్ద మహిళా సంఘం (ఐద్వా)అని అన్నారు. మహిళల హక్కుల కోసం నిరంతరం పోరాడే ఈ సంఘంలో సభ్యులుగా మహిళలు అధిక సంఖ్యలో చేరాలని కోరారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘం మండల నాయకురాలు పాల కావేరి, ప్రియాంక, పద్మ, ఇందిరా, సులోచన, యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.

# పిఆర్‌టియు క్యాలెండర్ ఆవిష్కరణ

## ఎంఈఓ మాతృనాయక్

కొండమల్లేపల్లి, మేజర్‌న్యూస్ : తెలంగాణ పిఆర్‌టియు కొండమల్లేపల్లి మండల శాఖ ఆధ్వర్యంలో సోమవారం ఎంఈఓ మాతృ నాయక్ చేతుల మీదుగా 2024 నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాన్ని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ఎల్ఎన్ నోడల్ ఆఫీసర్, జెడ్పిహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు సిహెచ్.శ్రీనివాస్ కాంప్లెక్స్ సెక్రటరీ ఎస్.చీన్యానాయక్, పిఆర్‌టియు రాష్ట్ర, జిల్లా, మండల నాయకులు, కొండమల్లేపల్లి శాఖా అధ్యక్షుడు రమేష్, ప్రధాన కార్యదర్శి జగదీశ్వర్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.





# సౌత్ సెంట్రల్ రైల్వే మజ్దూర్ యూనియన్ కార్మికుల నిరాహార దీక్ష

## నల్లగౌండ డిసిసి అధికార ప్రతినిధి పాశం నరేష్ రెడ్డి.



నల్గొండ అర్బన్, మేజర్‌న్యూస్ : నల్లగొండ రైల్వే స్టేషన్ ప్రాంగణంలో కార్మిక సంఘాలు పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ నిరాహార దీక్షను చేపట్టారు. సోమవారం రైల్వే కార్మికులు ప్లకార్డులు పట్టుకుని ఊరేగింపు నిర్వహించారు. నూతన పెన్షన్ స్కీమ్‌తో పదవీ విరమణ అనంతరం రిటైర్డ్ ఉద్యోగులకు భద్రత కరువు అవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. తిరిగి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ కార్మిక సంఘాల పిలుపులో భాగంగా ఈరోజు నల్లగొండలో నిరాహార దీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా డిసిసి అధికార ప్రతినిధి పాశం నరేష్ రెడ్డి, సిఐటియు కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి, బిఎస్ఎన్ఎల్ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు గోదా కృష్ణారెడ్డి నిరాహార దీక్ష శిబిరాన్ని ఉద్దేశించి హ్యూమన్ రైట్స్ ప్రొటెక్ట్ కౌన్సిల్ తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ ఇంచార్జ్ సాంబశివరావు, ఎస్‌సిఆర్ఎంయు డివిజన్ యూత్ కోఆర్డినేటర్ వై.నాగిరెడ్డి, ఎస్‌సిఆర్ఎంయు చైర్మన్ ఎం.రాంభద్రారావు, సెక్రటరీ కె.వెంకటేష్, వైస్ చైర్మన్‌లు గంగరాజు, మధు, వీరబాబు అసిస్టెంట్ సెక్రటరీలు ఎంవిఎస్ సాయిరాం, నరసింహారావు, సైదులు, మహేందర్‌లతో పాటు రైల్వే ఉద్యోగులు మరియు నడికుడి సెక్రటరీ సాయి కృష్ణ, కే.ప్రసాద్, ఏసుబాబు, జి దయాకర్, వైస్ చైర్మన్లు అబ్రహం, సుధాకర్ రెడ్డి, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

# విద్య, ఉపాధి రంగాన్ని రక్షించాలి

## – ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు పల్లె శివకుమార్

చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : దేశంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేయడమే కాకుండా మతపరమైన, విధ్వంసక పథకంతో విద్య యొక్క రాజ్యాంగ స్ఫూర్తికి, భావవ్యక్తీకరణకు భిన్నంగా నూతన విద్యా విధానం పేరుతో విద్యారంగాన్ని కాషాయీకరణ చేసేందుకు ప్రయత్నిస్తుందని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు పల్లె శివకుమార్ అన్నాడు. చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో ఎస్ఎఫ్ఐ మండల కమిటీ ఆధ్వర్యంలో చలో పార్లమెంట్ పోస్టర్ ను సోమవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా పల్లె శివకుమార్ మాట్లాడుతూ విద్యారంగాన్ని పరిరక్షించేందుకు ఎస్ఎఫ్ఐ ఇతర లౌకిక, ప్రజాస్వామ్య, ప్రగతిశీల విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఈనెల 12న దేశ రాజధాని ఢిల్లీలో పార్లమెంట్ మార్చ్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. యునైటెడ్ స్టూడెంట్స్ ఆఫ్ ఇండియా పేరుతో యునైటెడ్ స్టూడెంట్స్ ఫ్రంట్ ను ఏర్పాటు చేసి దేశంలో విద్యా, ఉపాధి రంగాన్ని రక్షించేందుకు దేశంలో ఏకతాటి పైకి వచ్చిన సంఘాలు సేవ్ ఎడ్యుకేషన్, రిజెక్ట్ ఎన్ ఈ పి సేవ్ ఇండియా, రిజెక్ట్ బిజెపి నినాదంతో ప్రచారం నిర్వహించాలని అన్నారు. భగత్ సింగ్ జాతీయ ఉపాధి హామీ చట్టం, ఉపాధి గ్యారెంటీ చేసి అందరికీ విద్య, ఉపాధి కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ పట్టణ అధ్యక్షుడు, కార్యదర్శులు దాసరి ప్రకాష్, సాతిరి మనోజ్ ,నత్తి నరేష్, విక్రమ్, సాగర్ శ్రవణ్ పాల్గొన్నారు.



# సహకార సంఘాలను బలోపేతం చేయాలని మంత్రికి వినతి

## గంజి మురళీధర్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి



నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : చేనేత సహకార సంఘాలకు, టెస్కోకు ఎన్నికలు నిర్వహించి నిధులు కేటాయించి బలోపేతం చేయాలని తెలంగాణ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గంజి మురళీధర్ తెలిపారు. తెలంగాణ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ ప్రతినిధి బృందం మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు, రాష్ట్ర అధ్యక్షుడు వనం శాంతి కుమార్, గౌరవ సలహాదారులు కూరపాటి రమేష్‌లతో కలిసి చేనేత జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గంజి మురళీధర్ మాట్లాడుతూ గత11 ఏండ్లుగా చేనేత సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించకపోవడంతో సహకార వ్యవస్థ నిర్వీర్యమై వస్త్రాల కొనుగోలు లేక ఉపాధి కోల్పోయి తీవ్ర ఇబ్బందులు పడుతున్న చేనేత, పవర్ లూమ్ కార్మికులను ఆదుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టాలని కోరారు. తెలంగాణ ఏర్పడిన నాటినుండి చేనేత సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించకుండా నిధులు కేటాయించకుండా చేనేత కార్మికుల సంక్షేమాన్ని గత ప్రభుత్వం విస్మరించిందని అన్నారు. చేనేత పవర్ లూమ్ వృత్తి రక్షణ, వృత్తిదారుల సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టాలని కోరారు. నూతన ప్రభుత్వం చేనేత వస్త్ర పరిశ్రమ అభివృద్ధి కోసం సహకార సంఘాల దగ్గర మాస్టర్ వీవర్స్ దగ్గర పేరుకపోయినా బట్టల నిలువలను ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాల తరహాలో వస్త్రాలను ప్రభుత్వమే కొనుగోలు చేసి చేనేత కార్మికులకు ఉపాధి కల్పించాలని కోరారు. చేనేత భీమా వయస్సు సడలించి అందరికీ వర్తింప చేయాలని, సిరిసిల్ల తరహాలో చేనేత, పవర్ లూమ్ కార్మికులకు వర్క్ షెడ్డు, ఇంటి నిర్మాణానికి ప్రత్యేక కోటా నిర్ణయించి అమలు చేయాలని కోరారు. గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన జియో ట్యాగ్ యాప్ ను రద్దుచేసి రాష్ట్రంలోని అన్ని మగ్గాలకు అనుబంధ వృత్తులకు జియో ట్యాగ్ వేసి కార్మికులందరికీ సంక్షేమ పథకాలు అందే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. చేనేత రంగానికి బడ్జెట్లో 1200 కోట్లు కేటాయించాలని చేనేత ,పవర్ రూమ్ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి పిఎఫ్, ఈఎస్ఐ, ప్రమాద బీమా సౌకర్యాలు కల్పించాలని కోరారు. ప్రభుత్వ సిబ్బందికి యూనిఫారాలకు కల్యాణ లక్ష్మి, షాది ముబారక్ పథకాలకు చేనేత వస్త్రాలను బహుకరించి చేనేత పరిశ్రమ అభివృద్ధికి తోడ్పాటు ఇవ్వాలని కోరారు. చేనేత మిత్ర కు ఇస్తున్న నగదు బదిలీ 5000 రూపాయలకు పెంచి తక్షణమే అమలు చేయాలని కోరారు. చేనేత సహకార సంఘాల ,చేనేత కార్మికుల అన్ని రకాల చేనేత రుణాలు మాఫీ చేసి 80 శాతం సబ్సిడీతో తిరిగి రుణాలు ఇవ్వాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం చేనేత వస్త్రాలపై నూలు, జరీ, రంగులు, రసాయనాలపై వేసిన జీఎస్టీని రద్దు చేయాలని వారు మంత్రిని కోరారు.

**మంత్రి తుమ్మల హామీ**

ఈ సందర్భంగా మంత్రి చేనేత జౌళి శాఖ అధికారులు చేనేత పవర్ లూమ్ కార్మిక సంఘాల నాయకులతో జాయింట్ మీటింగ్ ఏర్పాటు చేస్తామని సహకార సంఘాలకు వెంటనే ఎన్నికల నిర్వహిస్తామని బకాయిలు చెల్లించి నిలువ ఉన్న వస్త్రాలను కొనుగోలు చేస్తామని, సంక్షేమ బోర్డు ఏర్పాటు, నిధుల కేటాయింపు అంశాన్ని పరిశీలిస్తామని హామీ ఇచ్చారు.

# వాహనదారులకు డిస్కౌంట్ ఆఫర్



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : యాదాద్రి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో గల యాదగిరిగుట్ట, రాజపేట, తుర్కపల్లి, ఆలేరు, మోటకొండూరు, గుండాల మండలాలకు చెందిన ప్రజలకు తెలియజేయునది ఏమనగా వాహనదారులకు ట్రాఫిక్ పోలీస్ వారు విధించిన చలాన్లపై ప్రభుత్వం స్పెషల్ ఆఫర్ డిస్కౌంట్ ఇవ్వనైనది 2 వీలర్ పై విధించిన చలాన్లకు 80% డిస్కౌంట్, 4వీలర్స్ పై విధించిన చాలాన్లకు 60% డిస్కౌంట్ ఇట్టి ఆఫర్ ఈ నెల జనవరి 10వ తారీకు వరకు కలదు. కావున ఇట్టి అవకాశంను పై మండలాల ప్రజలు సద్వినియోగం చేసుకోగలరని కోరుచున్నాము.

# ఎంపిఎల్ కంపెనీ విస్తరణ పనులు నిలిపివేయాలి



చిట్యాల, మేజర్‌న్యూస్ : ఎంపిఎల్ కంపెనీ విస్తరణ పనులు ఆపివేయాలని సోమవారం చిట్యాల తహసిల్దార్ దశరద నాయక్‌ను కలిసి వినతీ పత్రం అందజేసిన బైకానీ నాగరాజు అనంతరం మాట్లాడుతూ గ్రామంలోని సర్వేనెంబర్ 295,299, 300లో గల 32 ఎకరాల విస్తీర్ణంలో ఎంపిఎల్ స్పాంజ్ ఐరన్ కంపెనీ విస్తరణ గురించి జనవరి 19 రోజున ప్రజాభిప్రాయ సేకరణ ను ప్రకటించడం జరిగింది. ప్రస్తుతం ఉన్న 60000 టిపిఎ నుండి లక్ష ఇరవై ఆరు వేల టిపిఎ వరకు ఉత్పత్తి కొరకు 412 కోట్లతో ప్రాజెక్టు పెట్టడం వల్ల వెలిమినేడు గ్రామంతో పాటు చుట్టుపక్కల 10 గ్రామాల ప్రజలు దుమ్ముదులి వాయు కాలుష్యం జల కాలుష్యం జరుగుతుంది కావున ప్రజలు జంతువులు గొర్రెలు పశువులు తీవ్ర అనారోగ్యానికి గురి కావడం జరుగుతాయి కావున ఈ ప్రజా సేకరణనులో ఎంపిఎల్ కంపెనీ విస్తరణను జరగకుండా అడ్డుకుంటామని భారత రాజ్యాంగం కల్పించినటువంటి ప్రతి మానవాళికి జీవించే హక్కును కాలరాస్తూ గ్రామం కు 500 మీటర్ల దూరంలో ఉన్నటువంటి ఎంపిఎల్ కంపెనీని ఇక్కడ నుండి దూర ప్రాంతాలకు తరలించాలని కోరుచున్నాము. ఈ కార్యక్రమంలో నల్లగంటి నరసింహారెడ్డి, దుర్గం లింగస్వామి, వడ్డేపల్లి చింటూ, బైకనీ స్వామి, ఏర్పుల శ్రీశైలం, పెంభల మల్లేష్, పెద్దాపురం శ్రీశైలం, దేశబోయిన వెంకటేష్, ఏర్పుల వంశీదోటి అంజయ్య పాల్గొన్నారు.

# స్పటిక లింగానికి పూజలు



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట పుణ్యక్షేత్రంలో సోమవారం వేకువ జామున సుప్రభాతంతో మొదలై నిత్యారాధనలతోపాటు ప్రత్యేక అర్చనలు చేపట్టారు. ఆర్జిత సేవ రాత్రి ప్రతిష్ట మూర్తులకు ఆరాధన సహస్రనామార్చన నిర్వహించారు. అనుబంధంగా కొనసాగుతున్న మందిరంలో రామలింగేశ్వరుని కొలుస్తూ అభిషేకం అర్చనలు, రుద్రహోమం నిర్వహించారు. పాత గుట్ట ఆలయంలో లక్ష్మీ నరసింహ స్వామిని ఆరాధిస్తూ నిత్య ఆరాధనతో పాటు కళ్యాణోత్సవ పర్వాలు నిర్వహించారు. రాత్రి 7 గంటల 30 నిమిషాలకు అర్చన రాత్రి 8 గంటల 15 నిమిషాలకు దర్శనాలు ప్రారంభం 9 గంటలకు ఆగింపు అనగా నివేదన తదుపరి ద్వారబంధన. సోమవారం వివిధ కైంకర్యాలలో వచ్చిన ఆదాయం 33,41,453.

# ఓపెన్ టెన్త్, ఇంటర్ ప్రవేశాలకు 11 ఆఖరి గడువు

నడిగూడేం,మేజర్‌న్యూస్:ఓపెన్ టెన్త్, ఇంటర్ ప్రవేశాలకు నెల 11 ఆఖరి గడువు అని నడిగూడేం బాలుర ఉన్నత పాఠశాల ఓపెన్ స్కూల్ కోఆర్డి నేటర్ మైనం శోబన్ బాబు ఒక ప్రకటన లో తెలిపారు.ఆసక్తిగల అభ్యాసకులు ప్రవేశాలు పొందాలని వివరాలకు 9948167007 నంబర్ కు సంరపదించాలని కోరారు.

# రూ. 22,880 కోట్లు విలువైన 286 ఎకరాల భూమి కబ్జా

- తక్షణమే భూములను స్వాధీనం చేసుకొని ప్రభుత్వం విక్రయించాలి
- నకిలీ పత్రాలు సృష్టించి కబ్జాలకు పాల్పడ్డ సంఘ విద్రోహ శక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలి
- నవాబ్ రయీస్ యార్ జంగ్ బహదూర్ భూముల వ్యవహారంపై రాష్ట్ర ప్రభుత్వం విచారణ జరిపించాలి
- సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఈ.టి. నరసింహ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ :మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా, బాల నగర్ మండల్, కూకట్ పల్లి గ్రామంలో వారసులులేని దివంగత నవాబ్ రయీస్ యార్ జంగ్ బహదూర్ చెందిన సర్వే నెంబర్1007లోని 286 ఎకరాల భూమిని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్వాధీనం చేసుకోవాలని, రూ. 22,880 కోట్లు విలువైన ఈ భూమిని బహిరంగ వేలం వేయడం ద్వారా వచ్చే ఆదాయాన్ని ప్రజా సంక్షేమ పథకాల అమలు కోసం ఉపయోగించాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఇ.టి.నరసింహా ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి కు విజ్ఞప్తి చేసారు. నవాబ్ రయీస్ యార్ జంగ్ బహదూర్ పాటు ఆయన కుటుంబం మొత్తం కూడా మరణించడంతో వేలాది కోట్ల రూపాయల విలువైన ఆ భూమిని కొంత మంది సంఘ విద్రోహ శక్తులు ఫోర్జరీ రిజిస్ట్రేషన్ పత్రాలను సృూఎష్టించి ఆక్రమించుకుంటున్నారని చెప్పారు. నవాబ్ రయీస్ యార్ జంగ్ బహదూర్ చెందిన భూములకు సంబంధించిన వ్యవహారాలపై వెంటనే రాష్ట్ర ప్రభుత్వం జోక్యం చేసుకుని సమగ్ర విచారణ జరిపించాలని, ఈ భూములకు సంబంధించి ఫోర్జరీ, నకిలీ డాక్యుమెంట్లను సృూఎష్టించిన వ్యక్తులు, సంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. కూకట్ పల్లి గ్రామంలో సర్వే నెంబర్1007లోని 286.00 ఎకరాలతో కూడిన ఈ ప్రధాన భూమి ప్రస్తుత మార్కెట్ విలువ ఎకరాకు రూ. 80 కోట్లు కాగా మొత్తం విలువ దాదాపు రూ. 22,880 కోట్లు ఉంటుందని ఆయన వెల్లడించారు. బషీర్ బాగ్, దేశోద్ధారక భవన్ లో సోమవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సిపిఐ హైదరాబాద్ జిల్లా కార్యదర్శి ఎస్. ఛాయాదేవి, సహాయ కార్యదర్శి బి. స్టాలిన్, జిల్లా కార్యవర్గ సభ్యులు నిర్లేకంటి శ్రీకాంత్, కంపల్లి శ్రీనివాస్, సమితి సభ్యులు చెట్టుకింది శ్రీనివాస్ లతో కలసి ఇ.టి.నరసింహా మాట్లాడారు. సర్వే నెంబర్1007లోని 286 ఎకరాల భూమికి చట్టబద్ధమైన పట్టేదార్ అయిన నవాబ్ రయీస్ యార్ జంగ్ బహదూర్ 1960లో మరణించారని, ఆయన మరణం తరువాత, ఆ భూమి ఆయన కుమారుడు ఫజిలత్ హుస్సేన్, అతని తల్లి, సోదరుడు, సోదరీమణుల పేరు మీద హక్కుగా నమోదు చేయబడిందని, తరువాత కాలంలో ఒకరొకరుగా మొత్తం కుటుంబసభ్యులు అందరు మరణించారని ఆయన వివరించారు. సాధిక్ మొహియుద్దీన్ అనే వ్యక్తి ఆ భూములను నవాబ్ రయీస్ యార్ జంగ్ బహదూర్ మనుమడు మహ్మద్ అలీ కొడుకు హషీమ్ అలీ అని తప్పుడు, ఫోర్జరీ మోసపూరిత హిబా, గిఫ్ట్ డీడ్ డాక్యుమెంట్లు సృూఎష్టించి, అక్రమాలకు పాల్పడ్డాడని, హషీమ్ అలీ అనే పేరు అధికారిక రెవెన్యూ రికార్డులలో ఎక్కడా లేదని, అందుకు సంబంధించిన ఆధారాలు కూడా లేదని, ఆ డాక్యుమెంట్లు కేవలం కల్పితం మాత్రమేనన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సృూఎష్టించబడిన నకిలీ డాక్యుమెంట్లతో పలు సొసైటీలు, కంపెనీలు, పలువురు వ్యక్తులు నవాబ్ రయీస్ యార్ జంగ్ బహదూర్ కుటుంబానికి చెందిన భూములను సొంతం చేసుకునేందుకు ప్రయత్నిస్తున్నారని ఆయన తెలిపారు. ఫైమ్ ప్రాపర్టీస్ అనే సంస్థ సర్వే నెంబర్1007లోని 286 ఎకరాలలో కొంత భూమి తమదని చెబుతున్నదని, కానీ అందుకు తగిన ఆధారాలు లేవని ఆయన చెప్పారు. మరోవైపు ఫైమ్ ప్రాపర్టీస్ సంస్థ ఆ భూములలో నిర్మాణాలను చేపట్టేందుకు ఎలాంటి రిజిసటషన్ చార్జీలను చెల్లించకుండా పలు డెవలప్మెంట్ అగ్రిమెంటను చేసుకుందని ఆయన తెలిపారు. హషీమ్ అలీ ఈ భూమిని ఎనిమిది మంది వ్యక్తుల భాగస్వామ్యంతో ఉన్న సహారా రియల్ ఎస్టేట్ అండ్ ఇన్వెస్ట్మెంట్ మేనేజ్మెంట్ కన్సల్టెన్సీ కు బహుమతిగా ఇచ్చాడని, ఆ తర్వాత దాని పేరును ఫైమ్ ప్రాపర్టీస్గా మార్చారని, నజీబ్ అహ్మద్ ప్రస్తుతం దాని మేనేజింగ్ పార్టనర్ పనిచేస్తున్నాడని ఈ.టి. నరసింహా వివరించారు. మరోవైపు భాగ్యనగర్ సొసైటీ, అనేక ఇతర సంస్థలు, పలువురు వ్యక్తులు అసలు పట్టేదార్ అయిన ఫజిలత్ హుస్సేన్ నుండి భూమి కొనుగోలు చేశామని వాదిస్తున్నారని తెలిపారు. మోసపూరిత పత్రాల ఆధారంగా ఫైమ్ ప్రాపర్టీస్ భూమి తమదేనని చట్టపరమైన చర్యలను ప్రారంభించిందని, దానితో పాటు హైదరాబాద్ శ్రీ సిద్దార్థ ఇన్ఫ్రా టెక్ అండ్ సర్వీసెస్ లిమిటెడ్, ఎసిఇ హెచ్ఐబిసి ప్రైవేట్ లిమిటెడ్ 2018లో జాయింట్ వెంచర్ డెవలప్ ఒప్పందాన్ని కుదుర్చుకుని పెద్ద మొత్తంలో డబ్బును అడ్వాన్స్ పొందిందని చెప్పారు. చట్ట ప్రకారం ఒక వ్యక్తికి వారసులు లేకుండా ఉంటె ఆ వ్యక్తి ఆస్తులు ప్రభుత్వానికే దక్కుతాయని, రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి కబ్జాదారుల నుంచి విలువైన నవాబ్ రయీస్ యార్ జంగ్ బహదూర్ భూములను కాపాడి, ఆ భూములను ప్రభుత్వమే విక్రయించి, వచ్చే ఆదాయంతో ప్రజా అవసరాలకు, ప్రభుత్వ పథకాల అమలు చేయాలనీ, నకిలీ పత్రాలు సృూఎష్టించి కబ్జాలకు పాల్పడ్డ సంఘ విద్రోహ శక్తులపై క్రిమినల్ కేసులు పెట్టి జైలుకు పంపాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసారు. నవాబ్ రయీస్ యార్ జంగ్ బహదూర్ భూముల వ్యవహారంపై తక్షణమే జోక్యం చేసుకొని రాష్ట్ర ప్రభుత్వం విచారణ జరిపి, కబ్జాదారులపై కఠిన చెర్యలు తీసుకొని, భూములను స్వాధీనం చేసుకొని , ప్రభుత్వమే విక్రయించి వచ్చిన ఆదాయంతో ప్రభుత్వ పథకాలు అమలు చేయాలనీ సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివ రావు ఇటీవలే ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి కు లేఖ రాసారని ఈ. టి. నరసింహ తెలిపారు.

# నంబర్ ప్లేట్లు లేకుండా వాహనం నడిపినచో అది చట్టరీత్యా నేరం



సికింద్రాబాద్ మేజర్ న్యూస్; జి శంకర్ రాజు, అసిస్టెంట్ కమీషనర్ ఆఫ్ పోలీస్, ట్రాఫిక్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్, బేగంపేట, హైదరాబాద్ మరియు వారి సిబ్బంధి అద్వర్యంలో బేగంపేట్ లోని బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్ సిబ్బంధీకి రోడ్డు ప్రమాదాలు మరియు నివారణ అనే అంశంపై అవగాహన కలుగ చేసినారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యంగా టు వీలర్స్, త్రీ వీలర్స్, ట్రాక్టర్లు, లారీలు, కార్లు వాళ్ళు నంబర్ ప్లేట్లు లేకుండా, ఉన్న వాటిని రూల్స్ ప్రకారము నిబంధనలకు అనుగుణంగా అమర్చుకోకుండ, అమర్చిన వారు పోలీసువారి నుంచి ట్రాఫిక్ ఛానల్ నుంచి తప్పించుకునే విధంగా, సగం విరిగిన నంబర్ ప్లేట్లు, అదేవిధంగా నంబర్ ప్లేట్లను విరగ్గొట్టడం, దానికి చీరలు అడ్డు పెట్టడం. లేదా చేతును అడ్డు పెట్టడం, అదేవిధంగా మాస్కులు అడ్డు పెట్టడం చేస్తున్నారు, అలా చేయడం చట్టరీత్య నేరం అని అన్నారు. అందుకోసం వాహనదారులు క్రమ పద్ధతిలో మోటర్ వాహన చట్టం ప్రకారం సరైన పాంట్ సైజులో నంబర్ ప్లేట్లు మార్చుకోవాలి. ఇంప్రాపర్ గా నంబర్ ప్లేట్లు అమర్చుకున్న వారిపైన చర్యలు తీసుకోబడును. సరైన నంబర్ ప్లేట్లు అమర్చడం వలన దొంగతనాలు, నేరాలు నివరించవచ్చును . ప్రతి ఒక్కరు తప్పని సరిగ లైసెన్స్ తీసుకోవాలి అని చెప్పరు. లైసెన్స్ లేకుండా వాహనం నడిపినచో అది చట్టరీత్య నేరమని తెలిపినారు. మోటారు వాహన చట్టం ప్రకారం డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా పబ్లిక్ రోడ్లపై ఎవరూ వాహనం నడపకూడదు. అలా వాహనాలు నడిపినచో 5000 వరకు చలాన్, మరియు మూడు నెలల జైలు శిక్షను కూడా పొందవచ్చు. వాహనాలు నిర్లక్ష్యముగ నడపటం ఎప్పుడు ప్రమాదకరం అన్నారు.మరియు వారికి కలిగిన సందేహాలను కూడా వివరించారు. ఇట్టి కార్యక్రమానికి సుమారు 150 ఉద్యోగులు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమములో శ్రీ జి.శంకర్ రాజు, ట్రాఫిక్ శిక్షణా సంస్థ, బేగంపేట్, హైదరాబాద్ వారితో పాటు శ్రీ చంద్ర శేఖర్, అమర్ ప్రేమ్ అడ్మినిస్ట్రేటివ్ మేనేజర్లు మరియు శ్రీకాంత్ సూపర్వైజర్ పాల్గొన్నారు.

# వినియోగదారుల మన్ననతోనే సేవకు సార్థకత

## పౌర సరఫరాల శాఖ ఎన్ఫోర్స్ మెంట్ డిప్యూటీ తాసిల్దార్ మాచన రఘునందన్



హైదరాబాద్, మేజర్ న్యూస్: వినియోగదారుల మన్నన పొందేలా సేవ లు అందించాలని,అవుడే సేవ కు సార్థకత చేకూరుతుందని వినియోగ దారుల వ్యవహారాలు, పౌర సరఫరాల శాఖ ఎన్ఫోర్స్ మెంట్ డిప్యూటీ తాసిల్దార్ మాచన రఘునందన్ స్పష్టం చేశారు సోమవారం నాడు ఆయన ఆమనగల్లు లో హెచ్ పి గ్యాస్ ఎజెన్సీ ని తనిఖీ చేశారు ఈ సందర్భంగా రఘునందన్ మాట్లాడుతూ..కొందరు వినియోగదారుల కు ఇప్పటికీ ఫోన్ ద్వారా రీఫిల్ బుక్ చేసుకోవచ్చన్న విషయం తెలియక,ఏజన్సీ కి వచ్చి తీకుకెళ్ళడం లేదా డెలివరీ బాయ్ ల పై ఆధార పడటం జరుగుతో దన్నారు.9493602222 నంబర్ కు మిస్ కాల్ చేసి కూడా రీ ఫిల్ బుక్ చేసుకోవచ్చని చెప్పారు.అలాగే వాట్సప్ నంబర్ 9222201122 తో కూడా బుక్ చేసుకునే సౌలభ్యం ఉందని వివరించారు.గ్యాస్ ఏజెన్సీ తో పాటు మంగళ్ పల్లి లో ఉన్న గ్యాస్ సిలిండర్ల గిడ్డంగి ని కూడా రఘునందన్ తనిఖీ చేశారు. సిలిండర్ల ను ఎవరు రవాణా చేస్తారు. రోజు ఎన్ని సరఫరా అవుతున్నాయి అని అడిగి తెలుసుకున్నారు.

# యాక్సెస్ హెల్త్ ఇంటర్నేషనల్ సీఈవోగా డాక్టర్ కృష్ణారెడ్డి

## - డైరెక్టర్ల బోర్డులోకి డాక్టర్ స్టెన్ వెర్మండ్



హైదరాబాద్, మేజర్ న్యూస్: ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు పొందిన యాక్సెస్ హెల్త్ ఇంటర్నేషనల్ రెండు ముఖ్యమైన మార్పులు చేసింది. ఆసియా, మిడిల్ ఈస్ట్, నార్త్ ఆఫ్రికాలో ప్రెసిడెంట్గా ఉన్న డాక్టర్ ఎన్ కృూఎష్ణారెడ్డి చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్గా నియమితు లయ్యారు. ఈయన అనుభవజ్ఞుడైన కార్డియాలజిస్ట్. 1997లో కేర్ హాస్పిట ల్స్ను సహ–స్థాపించారు. అదే సమయ ంలో బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ గా యేల్ యూనివర్శిటీ అన్నా ఎంఆర్ లాడర్ పబ్లిక్ హెల్త్ ప్రొఫెసర్, పీడియాట్రిక్ మెడిసిన్, ఇన్ఫెక్షియస్ డిసీజ్ ఎపిడెమియాలజీలో ప్రముఖ వ్యక్తి డాక్టర్ స్టెన్ వెర్మండ్ ను నియమించారు.ఈ సందర్భంగా డాక్టర్ ఎన్ కృూఎష్ణారెడ్డి మాట్లాడుతూ వ్యవస్థాపక సీఈవోగా, చైర్ గా డాక్టర్ విలియం హాసెల్టైన్ సహకారం ఉంటుందన్నారు. పదిహేను సంవత్సరాల క్రితం వేసిన వునాది. అభివృద్ధి చెందుతున్న ఆరోగ్య సవాళ్లు మా విజన్ కు మార్గనిర్దేశం చేస్తుందన్నారు.

# ఎమ్మెల్యే, కార్పొరేటర్ సహకారంతో పాపిరెడ్డి కాలనీ అభివృద్ధికి కృషి చేస్తా

## చిట్టి రెడ్డి శ్రీధర్ రెడ్డి



కూకట్ పల్లి మేజర్ న్యూస్, శేరిలింగంపల్లి నియోజకవర్గం శాసనసభ్యులు గాంధీ, స్థానిక కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ సహకారంతో పాపిరెడ్డి కాలనీ అభివృూఎద్ధికి కృూఎషి చేస్తానని బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కాలనీ కంటెస్టెడ్ అధ్యక్షుడు చిట్టి రెడ్డి శ్రీధర్ రెడ్డి పేర్కొన్నారు. పాపిరెడ్డి నగర్ లోని రోడ్డు నెంబర్ 11, 12 బి బ్లాక్ లో సిసి రోడ్ వేస్తున్న సందర్భంగా స్థానిక శాసనసభ్యులు గాంధీ, కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ ఆదేశాల మేరకు సీసీ రోడ్డు పనులు చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ అభివృూఎద్ధి పనులను నాణ్యత ప్రమాణాలతో వేయాలని కాంట్రాక్టర్లకు సూచించారు.ఈ కార్యక్రమంలో కాలనీ సీనియర్ నాయకులు ఈరెడ్డి దేవేందర్ రెడ్డి, మారెళ్ల శ్రీనివాస్,తెట్టెబావి ఆనంద్, తడికల రాజి రెడ్డి, కుమార్, వేణు రెడ్డి, డేవిడ్, నర్సింగ్ రావు, ఇర్మయ్య, రవి, తిరుపతి రెడ్డి, రాజు, ఇతర నాయకులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులను పరిశీలించిన కోమటిరెడ్డి చిన వెంకటరెడ్డి



చిట్యాల, మేజర్‌న్యూస్ : చిట్యాల మున్సిపాలిటీ పరిధిలోని 2వ వార్డు జంగాల కాలనీలో సోమవారం సిసి రోడ్డు, మురుగు కాలువ పనులను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి అనంతరం మాట్లాడుతూ వెనుకబడిన జంగాల, కంచరక కాలనీవాసులతో మాట్లాడుతూ మౌలిక వసతులకు కృషి చేస్తానని అలాగే రాబోయే రోజుల్లో రెండవ వార్డ్ అభివృద్ధికి ప్రత్యేక దృష్టి పెట్టి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కోనేటి కృష్ణ, కాంగ్రెస్ నాయకులు ఏర్పుల పరమేష్ బొబ్బిలి రామిరెడ్డి, ఏస్.కే.ఇబ్రహీం, పాల శివ, కోమటిరెడ్డి అమరేందర్ రెడ్డి, కళ్లెం నరసింహ, సల్ల రాజు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# యాదాద్రీశుని సేవలో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి





యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : నా రాజకీయ జీవితం మొదటిసారి యాదాద్రి శ్రీలక్ష్మీ నరసింహ స్వామి ఆశీస్సులతోనే ప్రారంభమైందన్నారు మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి.యాదాద్రి శ్రీలక్ష్మీ నరసింహ స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పాల్గొన్నారు. ఆయనకు ఆలయ సంప్రదాయ స్వాగతం పలికారు ఆలయ అర్చకులు, అధికారులు. దర్శనానంతరం మీడియా మాట్లాడుతూ భువనగిరి పార్లమెంట్ కి ఎంపీగా పోటీ చేసినప్పుడు ఇక్కడి ప్రజలు ఓటు వేసి గెలిపించారన్నారు.భువనగిరి ఎంపీగా ఉన్న ఐదు సంవత్సరాల కాలంలో పార్లమెంట్లో తెలంగాణ గళం వినిపించి రాష్ట్రాన్ని సాధించమన్నారు.తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ 10 సంవత్సరాల తరువాత అధికారంలోకి రావడంతో ఎమ్మెల్యే గా గెలుపొందిన నేను స్వామి వారి ఆశీస్సులు తీసుకున్నామన్నారు. పేదల ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిందన్నారు...కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చి ప్రజల్లో వెలుగులు నింపుతామన్నారు.బడుగు బలహీన వర్గాల ప్రజలకు సామాజిక న్యాయం అందేలా పాలనకొనసాగిస్తామన్నారు.అహంకారపూరితమైన నియంత పాలనకు రాష్ట్రంలో ప్రజలు చరమగీతం పాడరన్నారు. వీరి వెంట కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ఉన్నారు.

# గడ్డు పరిస్థితి

తిప్పర్తి, మేజర్‌న్యూస్ ః దేశ ఆర్థిక వ్యవస్థ మరింత గడ్డుపరిస్థితిని ఎదుర్కొంటున్నది. కార్పొరేట్లకు ఉద్దీపన వంటి ప్యాకేజీలు ప్రకటించినా ఇప్పట్లో ఎగబాకే సూచనలు కనిపించడం లేదు. రెండురోజులక్రితం వెల్లడైన అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ(ఐఎంఎఫ్) నివేదికలో భారత్ ఆర్థిక వ్యవస్థ తాము ఊహించిన దానికంటే ఎక్కువగా మందగించిందని తేల్చింది. తాజాగా భారతీయ రిజర్వు బ్యాంక్(ఆర్‌బీఐ) గవర్నర్ శక్తికాంతదాస్ కూడా ఆర్థిక సంక్షోభం ఇంతగా దిగజారుతుందని తాను అనుకోలేదని అన్నారు. అంటే సంక్షోభ తీవ్రత ఎంత ఆందోళనగా ఉందన్నది తెలుస్తోంది. ఇక ఈ పరిస్థితిని చక్కదిద్దడం తనవల్ల కాదన్న అభిప్రాయానికి దాస్ వచ్చేశారు. వాస్తవానికి వృాఎద్ధిరేటు ఐదు శాతానికి పడిపోవడం ఆశ్చర్యంగా ఉందని శక్తికాంతదాస్ నోటివెంట అలాంటి మాటలు రావడాన్ని బీజేపీ పెద్దలు ఊహించి ఉండరు. ఎందుకంటే ఏరికోరి శక్తికాంతదాస్‌ను ఆర్‌బీఐ గవర్నర్‌గా ప్రధాని మోడీ తెచ్చిపెట్టుకున్నారు. ఇప్పుడు ఆయన కూడా చేతులెత్తేయడం గమనార్హం. సంక్షోభాన్ని గట్టెక్కిస్తారని ఆశించిన బీజేపీ నేతలకు ఆర్‌బీఐ గవర్నర్ వ్యాఖ్యలు రుచించకపోయి ఉండొచ్చు. ఎంతోకొంత పడిపోతుందని అంచనా వేశాం తప్ప ఇంత తక్కువగా ఉంటుందని అనుకోలేదని వృాఎద్ధిరేటును చూసి ఆయన ఆశ్చర్యపోవడంలో వింతేమీ లేదు. కేంద్రంలోని కార్పొరేట్ వింగ్‌లో ఆర్థిక సెక్రటరీగా గుర్తింపు తెచ్చుకున్న శక్తికాంతదాస్‌కు ఆర్థిక పరిస్థితి గురించి ముందుగానే అంచనా లేదనుకోవడం అమాయకత్వమే అవుతుంది. ఆయన మోడీకి నమ్మినబంటు. ప్రస్తుత పరిస్థితుల్లో మందగమనాన్ని అంచనా వేసి చెప్పడం కష్టమేనని చెప్పిన గవర్నర్.. రెండో త్రైమాసికంలో వృాఎద్ధి మరింత కుంగిపోయే అవకాశం ఉందని చెప్పకనే చెప్పారు. అయితే, ఉద్దీపన చర్యలతో దేశ ఆర్థిక వ్యవస్థ తిరిగి వేగంగా పుంజుకుంటుందన్న ఆశ ఆయనకు ఏ కోశానా లేదు. పొమ్మనలేక పొగపెట్టినట్టుగా రఘురామ్‌రాజన్‌ను, ఉర్జిత్‌పటేల్‌ను తప్పుకునేలా చేసిన మోడీ సర్కార్ శక్తికాంతదాస్‌ను అలా సాగనంపుతారని అనుకోలేం.

కార్పొరేట్ అనుకూల నిర్ణయాలే ప్రస్తుత ఈ పరిస్థితికి కారణం. నోట్లరద్దు, జీఎస్టీలు ఆర్థికరంగాన్ని మరింత ఆందోళనలోకి నెట్టేసాయి. ఈ విధానాలు చిన్న వ్యాపారులు, అసంఘటిత రంగాలను కుప్పకూల్చాయి.. కనీస వేతన చట్టం అమలుగాక పోవడం, ఉపాధి తగ్గడం, ఉద్యోగాలు పోవడం జరుగుతున్నాయి. కార్పొరేట్లకు, పారిశ్రామికవేత్తలకు లక్షల కోట్ల రుణాలివ్వడం వల్ల బ్యాంకులు దివాళా తీశాయి. ఎల్ఐసీ, బీఎస్ఎన్ఎల్, ఎయిర్ ఇండియాలను అమ్మకానికి పెట్టింది. అందులో భాగంగానే భారత్ పెట్రోలియం సంస్థను అమ్మేయడానికి రేటు కూడా ఖరారు చేసింది. ఆఖరుకు రక్షణ సంస్థలనూ ప్రయివేటీకరించేందుకు సిద్ధమైంది. బొగ్గులోనూ విదేశీ పెట్టుబడులకు ఆహ్వానం పలికింది. ప్రస్తుత సంక్షోభానికీ, ప్రజల మధ్య అసమానతలు పెరగడానికీ ప్రధాన కారణం ప్రభుత్వరంగాన్ని విస్మరించి ప్రయివేటు పెట్టుబడులకు అనుమతించడమేనన్నది అనుభవం చెవుతున్న సత్యం.

వృాఎద్ధి రేటు ఐదుశాతంగా పడిపోయిందని కేంద్రప్రభుత్వం గతనెలలోనే ప్రకటించింది. అయితే, మందగమన పరిస్థితులు పోయి ఆర్థిక వ్యవస్థ ఎప్పుడు కోలుకుంటుందన్న దానికి శక్తికాంతదాస్ వద్ద స్పష్టమైన సమాధానం లేదు. సర్కారు సరైన చర్యలు తీసుకుంటే పరిస్థితులు చక్కబడొచ్చంటున్న ఆర్‌బీఐ గవర్నర్ ఇప్పుడు తీసుకుంటున్న నిర్ణయాలు మంచివేనని చెప్పేందుకు వెనుకాడుతున్నారు. రిజర్వు బ్యాంకు నుంచి అందుకున్న లక్షన్నరకోట్లకు పైగా సొమ్ములో బ్యాంకులకు రూ.70వేలకోట్లను కేంద్రం కేటాయించింది. నిరర్థక ఆస్తుల ఊబిలోకి జారిపోయిన బ్యాంకులను బయటకు లాగే పేరిట విడతలవారీగా వేలకోట్లు కుమ్మరిస్తున్నది. బ్యాంకుల వద్ద డబ్బు లేకపోవడానికి కారణం పారిశ్రామికవేత్తల్లో కొందరు తీసుకున్న డబ్బును చెల్లించకుండా ఎగ్గొట్టడమే. బ్యాంకులను మోసగించిన వారిపై ఎలాంటి చర్యలూ లేవు. వారి నుంచి వసూళ్లు చేస్తున్నదీ లేదు. మందగమనానికి ప్రజల్లో కొనుగోలుశక్తి లేకపోవడమే ప్రధాన కారణం. విదేశీపెట్టుబడుల కోసం ద్వారాలు తెరవడం, పారిశ్రామికవేత్తలకు ఉద్దీపనలు, రాయితీలు, వడ్డీరేట్లు తగ్గించడం వంటి నిర్ణయాలు తీసుకున్నా ఇవేమీ దిగజారుతున్న ఆర్థిక వ్యవస్థను ఆదుకోలేవన్నది ఆర్థికనిపుణుల విశ్లేషణ.

యాజమాన్యాలను ఆదుకునేందుకు కేంద్రం పెద్దలు హడావుడి పడ్డారే గాని, ఉద్యోగాలు కోల్పోయిన వారికి, నిరుద్యోగులకు సహాయంగా చిటికెన వేలు కదల్చలేదు. ఈ ఉద్దీపన కుబేరులకు తప్ప సామాన్యులకు ఒరగబెట్టిందేమీ లేదు. కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా మోడీ ప్రభుత్వం వ్యవహరించిన విధానాల వల్లనే అసమానతలు పెరిగాయన్నది వాస్తవం. ఈ సంక్షోభం నుంచి గట్టెక్కేందుకు, ప్రభుత్వ పెట్టుబడులను ప్రోత్సహించడమే పరిష్కారమార్గమని అమర్త్యసేన్, ప్రభాత్‌పట్నాయక్ లాంటి ఆర్థిక వేత్తలతో పాటు వామపక్షాలూ చెబుతున్నాయి. పెట్టుబడిదారులకు కొమ్ముకాస్తున్న మోడీ ప్రభుత్వం మేధావుల విజ్ఞప్తులను చెవికెక్కించుకుంటున్నదెక్కడీ.

# మహా మంచిమాట

కోదాడ, మేజర్‌న్యూస్ ః కులం అడ్డుగోడలు – మతం నిలువు గోడలు మనిషి జీవితాన్ని ఛిద్రం చేస్తున్న సమాజం మనది. తమ కులానికి చెందని వారిని, తమ మతం కానివారిని ప్రేమించినందుకు, పెండ్లాడినందుకు సొంత బిడ్డల్ని సైతం నిర్థాక్షిణ్యంగా నరికి చంపుతున్న దుస్థితి. ఈ నేపథ్యంలో బుధవారంనాడు సర్వోన్నత న్యాయస్థానం కుల, మతాంతర వివాహాలపై వెలువరించిన అభిప్రాయం అక్షరాలా అనుసరణీయం. ''కులాంతర, మతాంతర వివాహాలకు వ్యతిరేకం కాదు. అలాంటి వివాహాలవల్ల 'సమాజవాదం' బలపడుతుంది. హిందూ–ముస్లిమ్ వివాహాలు కూడా ఆమోదయోగ్యమే. చట్టప్రకారం ఒకరినొకరు పెండ్లాడితే సమస్య ఏముంటుంది. కులాల అంతరాలు కూడా తొలగిపోతే మంచిదే. ఉన్నత కులాలు, నిమ్న కులాలుగా చెప్పుకుంటున్నవాళ్లు పెండ్లిండ్లు చేసుకుంటే మరింత మేలు" అని జస్టిస్ అరుణ్ మిశ్రా, జస్టిస్ ఎం.ఆర్.షాలతో కూడిన ధర్మాసనం వ్యాఖ్యానించింది. ఛత్తీస్‌ఘడ్‌కు చెందిన హిందూ యువతిని ముస్లిం యువకుడు హిందూ మతంలోకి మారి పెండ్లి చేసుకోవడాన్ని వ్యతిరేకిస్తూ ఆమె తండ్రి హైకోర్టును ఆశ్రయించగా, హైకోర్టు ఆ ఇద్దరూ కలిసి జీవించవచ్చునని తీర్పునిచ్చింది. హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ అమ్మాయి తండ్రి సుప్రీం కోర్టును ఆశ్రయించగా ఈ కేసును విచారించేందుకు ధర్మాసనం అంగీకరించలేదు. ఈ కేసు విచారణ జరపబోమని స్పష్టం చేస్తూ ''ఆమె ప్రయోజనాలు కాపాడాలని తాము కోరుకుంటున్నామని, ఆ యువతిని బాగా చూసుకోవాలని, నమ్మకమైన భర్తగానేకాక గొప్ప ప్రేమికునిగా మసలుకోవాలని" కోర్టు అతనికి సూచించింది.

భారత రాజ్యాంగం, చట్టం ఏనాడూ కుల, మత వివక్షలను అంగీకరించలేదు. వ్యక్తులు ఏ మతం నుంచి ఏ మతంలోకైనా మారే స్వేచ్ఛను, అలాగే ఏ మతం, కులంవారినైనా వివాహమాడే అవకాశాన్ని కల్పించింది. ఇందుకు వ్యతిరేకంగా నిర్ణయాలు తీసుకునేవారిని శిక్షించేందుకు కఠిన చట్టాలు కూడా తయారు చేసింది. అయితే చట్టం కన్నా విశ్వాసం ముఖ్యమని భావించేవాళ్లు, రాజ్యాంగం కన్నా మనుధర్మం ఉత్తమమని నమ్మేవాళ్లూ మాత్రం చట్టాలను చట్టుబండలు చేసి మానవత్వాన్ని మంటగలువుతున్నారు. మత విశ్వాసం, కులహౌదా చుట్టూ అల్లబడిన మాయ (మిత్)కు లోనై, 'స్థాయి' (స్టేటస్)కు బందీలై తమ కులం కలుషితం కాకుండా, మతం మలినం కాకుండా కాపాడుకోవాలన్న 'అహం'తో ఆలోచనలు కమ్మేయగా తమవేలితో తమ కండ్లనే పొడుచుకుంటున్నారు.

మానవత్వం ఉన్న తల్లిదండ్రులు, తోబుట్టువులు ఎవరైనా తాము అల్లారుముద్దుగా కనిపెంచుకున్న తమ రక్తం పంచుకు పుట్టిన వాళ్ళు పచ్చగా పది కాలాల పాటు బతకాలనుకుంటారు. అందుకు ఎంతో శ్రమిస్తారు. అయితే వివాహం విషయంలోకి వచ్చేసరికి తమ ఆచారాలను పాటించని తమ పిల్లల ఎడల హంతకులుగా మారిపోతారు. తమ పిల్లలను వివాహమాడే వ్యక్తులకు అన్ని అర్హతలు ఉన్నప్పటికీ, వారి దాంపత్య జీవితం సాఫీగా, సుఖవంతంగా సాగిపోతుందన్న నమ్మకమున్నప్పటికీ కేవలం కులం, మతం కారణంగా వారి వివాహాన్ని అడ్డుకుంటారు, వారిని అంతమొందించే దుస్థితికైనా దిగజారుతారు. దిగజారుతున్నారు కూడా. మన దగ్గర ప్రణరు ఉదంతం నుంచి, కేరళకు చెందిన హరియా ఇప్పుడు ఈ యువతి వరకూ ఇలాంటి ఉదంతాలు మన దేశంలో వేలూ లక్షలు.

నిజానికిది ఒక భయంకరమైన మానసిక సమస్య. అంతకుమించి భావజాల సమస్య. అవును! వ్యక్తులను తమతమ కులాల, మతాల పరిధిలో బంధించేందుకు సృాఎష్టించిన భావజాలాలు అనివార్యంగా ఆయా కుల, మతస్తుల బుర్రకెక్కి వారిని బుద్ధిహీనులుగా మార్చుతున్నాయి.

రక్త సంబంధీకులు అన్య కుల, మతస్తులను ప్రేమించి, పెండ్లాడే సమయంలో వారి కుటుంబ సభ్యులు ఇంత కిరాతకంగా ప్రవర్తించేందుకు వారి చుట్టూ ఉన్న సాటి కులస్తులు, మతస్తులు కూడా ఒక ప్రధాన కారణం. ఇంకా భూస్వామ్య భావజాలం అధికంగా ఉన్న మన దేశంలో ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలో గ్రామంపై తమ పట్టు నిలువుకునేందుకు కులపెద్దలు ఇలాంటి విషయాలలో ఆయా కుటుంబీకులపై నిర్థాక్షిణ్యంగా, దారుణంగా ప్రవర్తిస్తారు. హర్యానా ఖాఫ్ పంచాయతీలంత భయంకరంగా భౌతిక దాడులకు పాల్పడనప్పటికీ, మానసికంగా, సామాజికంగా వారిని ఒంటరి చేసి, వెలివేస్తారు. కుల, మతాతీత వివాహాలు జరిగిన కుటుంబాలకు చెందిన యువతీ యువకులకు వివాహాలు కాకుండా వేధిస్తారు. సాటి సమాజం నుంచి ఎదురయ్యే ఈ దారుణ మానసిక, శారీరక, సామాజిక దాడిని తట్టుకోలేక తమ పిల్లలు చేసిన 'పాపానికి' ప్రక్షాళనగా పాము తన పిల్లలను తానే చంపుకుతిన్నట్టు ప్రవర్తిస్తారు.

ఈ నేపథ్యంలో సర్వోన్నత న్యాయస్థానం పలికిన హిత వచనాలు, చేసిన సూచనలు సాటి మనుషుల పుట్టుక కారణంగా వారిపై వివక్ష ప్రదర్శించే చెంపపెట్టులాంటివి. మూర్ఖపు కులతత్వం నిండిన తల్లిదండ్రులకు, రక్త సంబంధీకులకు కనువిప్పులాంటివి. సర్వోన్నత న్యాయస్థానం హితవచనాలను నిండుమనస్సుతో స్వీకరిద్దాం. మనమూ పాటిద్దాం. వివక్ష కానరాని ఉన్నత సమాజంవైపు అడుగులేద్దాం.

# ఒకే భాష ఎవరి కోసం..?

*''జన గణ మన అధినాయక జయహే!*
*భారత భాగ్యవిధాతా!*
*పంజాబు సింధు, గుజరాత, మరాఠా*
*ద్రావిడ, ఉత్కళ, వంగ!*
*వింధ్య, హిమాచల, యమునా గంగ*
*ఉచ్ఛల జలధితరంగ!"...*

అంటూ వైవిధ్య భరితమైన భారతదేశ భౌగోళిక, భాషా, సాంస్కృాఎతిక ముఖచిత్రాన్ని హృాఎద్యంగా ఆవిష్కరిస్తాడు విశ్వకవి రవీందద్రనాథ్ ఠాగూర్.. ఇది కోట్లాది మంది భారతీయులు గొంతుల్లో ప్రతిధ్వనించే మన జాతీయగీతం. మన జాతీయ భావనకు, నిజమైన భారతీయతకు ఓ ప్రతీక. రవీందదు చెప్పినట్టు భిన్న మతాలకు, భిన్నజాతులకు, భిన్న భాషలకు, విభిన్న సంస్కృాఎతులకు నిలయం ఈ నేల. భిన్నత్వంలో ఏకత్వం.. ఏకత్వంలో భిన్నత్వమే భారతీయతగా నిర్మించబడ్డ దేశం. కాబట్టే సుసంపన్నమైన, బహువిధమైన నా దేశ వారసత్వ సంపద నాకు గర్వకారణమని ''ప్రతిజ్ఞ" చేస్తున్నాం. కానీ నేడు ఆ భారతీయతకే ప్రమాదం ముంచుకొస్తుందా..? పాలకపార్టీ నేతల ప్రకటనలు, వారి పాలనా తీరూ చూస్తుంటే అవుననే సంకేతాలే కనిపిస్తున్నాయి. ''ఒకే దేశం.. ఒకే భాష" అంటూ బీజేపీ అధ్యక్షుడు, హౌం మంత్రి అమిత్‌షా తాజా ప్రకటన దీనిని మరింత రుజువు చేయటమే కాదు, దేశంలో ప్రకంపనలు సృాఎష్టిస్తున్నది.

''హిందీ దివస్" సందర్భంగా.. హిందీ జాతీయ భాషగా అమలు పరచాలనీ, అందరూ హిందీ మాట్లాడాలనీ, దేశాన్ని ఏకం చేయగలిగే భాష హిందీ ఒక్కటేననీ సెలవిచ్చారు అమిత్‌షా. ఇది రాజ్యాంగ విరుద్ధమే గాక, భారతదేశ ఔన్నత్యానికే పెను సవాలు. ఎందుకంటే.. ఈ దేశం భిన్న జాతుల, మతాల, భాషల, సంస్కృాఎతుల సమాహారం. అందుకే స్వాతంత్ర్యానంతరం ఈ దేశాన్ని ''భారత యూనియన్"గా ప్రకటించుకున్నాం. కానీ, ఇప్పుడా సమాఖ్య స్ఫూర్తికే విఘాతం కలిగించే విధంగా బీజేపీ వ్యవహరిస్తున్నది. ఇప్పటికే అమలులోకి తెచ్చిన ఆర్టికల్ 370 రద్దు వంటి అప్రజాస్వామిక నిర్ణయాలు మొదలుకుని ఇప్పుడు ''ఒకే దేశం ఒకే భాష" అనే అప్రజాస్వామిక ప్రతిపాదన వరకూ అన్నింటా ఇదే వ్యక్తమవుతుండటం గమనార్హం! ఈ దేశంలో 130 కోట్లమంది ప్రజలున్నారు. మెజారిటీ ప్రజలకు హిందీ మాతృాఎభాష కాదు. దేశం మొత్తం మీద చూసినా హిందీ మాట్లాడేవారు 45శాతానికి లోపే. కాబట్టే మన రాజ్యాంగం.

సూర్య



# శ్రీరామచంద్రుని సద్గుణాలు అలవర్చుకోవాలి



నల్గొండ అర్బన్, మేజర్‌న్యూస్ : సెయింట్ ఆంతోనీ హైస్కూల్ ప్రాంగణంలోనికి "శ్రీశ్రీశ్రీ త్రిదండి దేవనాథ జీయర్ స్వామి" విచ్చేసి మా యొక్క పిల్లల్ని ఉద్దేశిస్తూ, పిల్లలు విద్యతోపాటు, పెద్దలను గౌరవించడం, సంస్కారాన్ని పాటించడం, క్రమశిక్షణను కలిగి ఉండడం వంటి నైతిక విలువలను కలిగి ఉండాలని, మనమందరము సంస్కృతి, సాంప్రదాయాలను అలవర్చుకోవాలని, శ్రీరామచంద్రుని యొక్క సద్గుణాలను అలవర్చుకోవాలని, చెప్పుతూ విద్యార్థులకు మంగళా శాసనములు చేసినారు. "శ్రీ శ్రీ శ్రీ రామానుజ చిన్న జీయర్ స్వామి"వారి ఆశీస్సులు కూడా మనందరికీ ఉంటాయని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వ్యవహర్త శ్రీ నేవర్సు అభిలాష్ - దీపిక, చకిలం వేణుగోపాలరావు- సంధ్యారాణి, జానకి దేవి విజయ, సుజాత, పాఠశాల సిబ్బంది కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు సమిష్టిగా కృషి చేయాలి

## కొడారి వెంకటేశ్

★ అధికారులు సంబంధంలేని వారికి అహ్వానాలు

★ ఇటుక బట్టిలలో, కర్మాగారాలలో, విధులలో బాల కార్మికులు

★ యాదాద్రిభువనగిరి జిల్లాను "బాలకార్మిక రహిత "జిల్లాగా మార్చాలి

★ బాలల హక్కుల పరిరక్షణ వేదిక కొడారి వెంకటేశ్

భువనగిరి టౌన్, మేజర్‌న్యూస్ ః యాదాద్రిభువనగిరి జిల్లాలోని ప్రభుత్వ యంత్రాంగంతో పాటు జిల్లాలోని అన్ని స్వచ్ఛంద సంస్థలు,బాలల హక్కుల సంఘాలు, చైల్డ్ రైట్స్ ఆక్టివిస్ట్‌ల సమిష్టి కృషితో యాదాద్రిభువనగిరి జిల్లాను "బాలకార్మిక రహిత జిల్లా"గా "చెల్డ్ ఫ్రెండ్ డిస్ట్రిక్ట్"గా ఏర్పాటు చేయాలని బాలల హక్కుల పరిరక్షణ వేదిక ఆల్ ఇండియా పెరెంట్స్ అసోసియేషన్ ఆద్వర్యంలో ప్రజా వాణి కార్యక్రమములో జిల్లా ఆదనపే కలెక్టర్‌కు వినతి పత్రంను అందించారు.ఈ సందర్భంగా వారు మాటలాడుతు బాలల సంక్షేమానకి కొందరు అధికారులు చర్యలు తీసుకోవడం లేదని ఆరోపించారు.ప్రతి సంవత్సరం జనవరి-1వ తేది నుండి 31వరకు జరిగే "ఆపరేషన్ స్మైల్" జూన్-1వ తేది నుండి 31వ తేది వరకు జరిగే "ఆపరేషన్ ముస్కాన్"ల సమావేశంలో అందరి భాగస్వామ్మం ఉండడంలేదని అన్నా రు. కొందరు అధికారులు తమకు అనుకులంగా ఉన్నవారికి,పిల్లల హక్కుల అభివృ ద్ధికి సంబంధంలేనివారికి అహ్వానాలు పంపి,సమావేశ్యాలలో భాగస్వామ్మం చేస్తున్నారని ఆరోపించారు. యాదాద్రిభువనగిరి జిల్లాలో అనేక మంది బాలలు బడి మానేసి పట్టణాలో భిక్షాటన చేస్తున్నారని, గ్రామీణ ప్రాంతాలలో ఇటుక బట్టిలలో, కార్మగారాలలో కార్మికులుగా పని చేస్తున్నారని తెల్పారు. భవిష్యత్‌లో ఇలాంటి సంఘటలు పునరావృత్తం కాకుండ కలెక్టర్ తగిన చర్యలు తీసుకోవాలని,అందరి భాగస్వామ్యంతో బాలల అభివృద్ధికి, బాలల పరిరక్షణ కోసం కృషి చేయాలని కోరారు.



# మంత్రి ఉత్తమ్‌ను కలిసి నాయకులు



కోదాడ, మేజర్‌న్యూస్ : మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని స్థానిక నాయకులు హైదరాబాద్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. మంత్రి ఉత్తమ్‌కు పుష్పగుచ్ఛం అందజేశారు. శాలువాతో సన్మానించారు. మంత్రిని కలిసిన వారిలో నాయకులు నాగిరెడ్డి, దొంతిరెడ్డి శ్రీనివాస రెడ్డి, వెంకన్న, పలువురు నాయకులు ఉన్నారు.

# డిండి నుండి గొనకోల్ వరకు రోడ్డు మరమ్మతులు

## శంఖు స్థాపనలు చేసిన ఎమ్మేల్యే బాలునాయక్



డిండి, మేజర్‌న్యూస్ ; ఎట్టకేలకు డిండి గొనకోల్ రోడ్డుకు మరమ్మత్తులు రావడంతో ప్రజలు వాహనదారులు ఆనందిస్తున్నారు. 2.45 కోట్ల రుపాయలతో నిర్మించతలపెట్టిన రోడ్డు పనులకు దేవరకొండ ఎమ్మేల్యే నేనావత్ బాలునాయక్ సోమవారం శంఖుస్తాపన చేశారు. గత నాల్గు సం॥రాలుగా అనేక పర్యాయాలు మోరపెట్టుకున్న పనుల జర్గలేదని ఇప్పటికైనా జర్గడంతో ఆనందంగా వుందన్నారు ప్రయానికులు. ఈ సందర్భంగా ఎమ్మేల్యే బాలునాయక్ మాట్లాడుతు ఇది ప్రజా ప్రభుత్వమని సమస్యలు పరిస్కరించడమే దేయంగా పనిచేస్తుందని, ప్రభుత్వం ప్రవేశపెట్టే ప్రతి సంక్షేమ పథకాలు అర్హులందరికి అంది తీరుతుందని, అనర్హులకు తావు లేదని అదికారులు ఆ దిశగా పనిచేయాలని అన్నారు. రోడ్డు పూర్తి స్తాయిలో చేడి పోయిందని అదికారులు చోర్వచూపి త్వరితగతిన పనులు జరిపంచాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎమ్‌పిపి మాదవరం సునిత జనార్దన్ రావు, తహసీల్దార తిరుపతయ్య, ఎమ్‌పిడిఓ దానియల్, పిఆర్ ఎఇ విజయ్ కుమార్, గ్రామ సర్పంచ్ మేకల సాయమ్మ కాశన్న, ఎమ్‌పిటిసిలు రాదిక, వెంకటయ్య, నాయకులు డి. వెంకటేశ్వర్ రావు,డి. యాదగిరి రావు, కాంగ్రేస్ మండల పార్టి అధ్యక్షలు రాజేష్ రెడ్డి,రాష్ట్ర నాయకులు సిరాజ్‌ఖాన్, నాయకులు రామ్‌కిరణ్, రాంసింగ్, నల్లవెల్లి దామోదర్ రెడ్డి, రెఖ్యానాయక్, లక్పతి నాయక్, చింతలపూడి భాస్కర్ రెడ్డి, ఎమ్‌పిటిసి శేఖర్ రెడ్డి, గడ్డమీది సాయి, బాముడు, పోలం లక్ష్మణ్, తదితరులు పాల్గోన్నారు. అనంతరం వివిద వర్గాల వారు, అదికారులు, సర్పంచ్‌లు, ఎమ్‌పిటిసీలు ఎమ్మేల్యే బాలునాయక్‌ను శాలువాలతో ఘణంగా సన్మాణించారు. ఈ సందర్భంగా లక్ష రుపాయల కళ్యాణ లక్ష్మి చేక్కును లభిద్దారులకు అందించారు.

# జగదీశ్వర రెడ్డిని కలిసిన జలేందర్ రెడ్డి



చిట్యాల, మేజర్ న్యూస్ : మాజీ మంత్రి సూర్యాపేట శాసన సభ్యులు గుం తకండ్ల జగదీష్ రెడ్డిని ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలి యజేసిన తెలంగాణ ఉద్యమనాయకులు గోధుమగడ్డ జలంధర్ రెడ్డి.

# కళ్యాణ లక్ష్మీచెక్కులు పంపిణీ చేసిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : యాదాద్రి భువనగిరి జిల్లా సోమవారం బొమ్మలరామరం మండలం, తుర్కపల్లి, రాజపేట యదగిరిగుట్ట మండలాల్లో కళ్యాణ లక్ష్మీ చెక్కులను పంపిణీ చేసిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, బొమ్మలరామరం మండలంలో 40 చెక్కులు, తుర్కపల్లి మండలంలో 37,రాజపేట మండలంలో 22, యాదగిరిగుట్ట మండలం 54 చెక్కులను పంపిణీ చేసారు. విప్ మాట్లాడుతూ ఇది ప్రజా పాలన ప్రజలందరూ ఏ సమస్య ఉన్న తన వద్దకు తీసుకురావచ్చన్నారు. అర్హులందరికీ ఆరు గ్యారెంటీ స్కీములు అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా మండలాల ప్రజాప్రతినిధులు, అధికారులు, సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

***మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని పరామర్శించిన ప్రభుత్వ విప్***



తెలంగాణ రాష్ట్ర రోడ్లు భవనాల, సినిమాటోగ్రఫీ మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డిని ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పరామర్శించినారు. ఈ సందర్భంగా వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి మీరు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. వీరి వెంట యాదగిరిగుట్ట ఎంపీపీ చీర శ్రీశైలం ఉన్నారు.

# ఎమ్మార్పీఎస్ యాదాద్రి జిల్లా ప్రధాన కార్యదర్శిగా బోయలింగస్వామి



చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : యాదాద్రి భువనగిరి జిల్లా ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా చౌటుప్పల్ మండలం పంతంగి గ్రామానికి చెందిన బోయ లింగస్వామిని మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు నియమిస్తున్నట్లు ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు గోవింద్ నరేష్ మాదిగ సోమవారం భువనగిరిలో నిర్వహించిన సమావేశంలో ప్రకటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బోయలింగ స్వామి చేస్తున్న సేవలను గుర్తించి జిల్లాలో అత్యంత కీలకమైన జిల్లా ప్రధాన కార్య దర్శి పదవిని అర్హులుగా గుర్తించి ఇవ్వడం జరిగిందని అన్నారు. అనంతరం బోయ లింగస్వామి మాదిగకు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా బోయ లింగ స్వామి మాదిగ మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ కు ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు గోవిందు నరేష్ మాదిగకు, జిల్లా అధ్యక్షులు దుబ్బా రామకృష్ణ మాదిగకు, తన తోటి సహచరులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. జిల్లాలో మాదిగ జాతి ప్రయోజనాల కోసం తన శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని అన్నారు.